

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్
గురువారం 3 ఆగస్టు 2017 | 20





కందుల ధర

భారీగా పతనం

కందులు ధరలు గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా భారీగా పతనమయ్యాయి. జూన్, జూలై మాసాల్లో ధరలు పెరుగుతాయని భావించి పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన వ్యాపారులు ఇప్పుడు నష్టాల్లో కందులను అమ్ముతున్నారు.

మెయిన్‌లో..

మద్యం విక్రయించినా.. జూదమాడినా

రూ.50 వేల జరిమానా

- దామస్తాపూర్ గ్రామస్థుల ఏకగ్రీవ తీర్మానం

మెయిన్‌లో..

అప్పుల బాధతో

రైతు ఆత్మహత్య

- బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంలో ఘటన

3

- స్వచ్ఛ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులదే..
- లక్ష్యానికి మరింత చేరువలో వికారాబాద్ మునిసిపాలిటీ
- 90 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి
- తాండూరు మున్సిపాలిటీలో 64 శాతం మాత్రమే పూర్తి
- మున్సిపల్ పరిధిలో బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా,రేషన్‌కార్డు రద్దు
- లక్ష్యాన్ని చేరుకోని మున్సిపల్ కమిషనర్లపై చర్యలు

టార్గెట్ 15th



రాష్ట్రంలోని మున్సిపాలిటీను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ - ఓడీఎఫ్) పట్టణాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈనెల 15 నాటికి అన్ని మున్సిపాలిటీలను స్వచ్ఛ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దేలా సర్కార్ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించింది. స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్డి లేని ప్రతి కుటుంబం నిర్మించుకోవాలని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలో నివసించే ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. 15 నాటికి జిల్లాలోని వికారాబాద్, తాండూరు మన్సిపాలిటీలను స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టారు.

వార్త 10లో..

గిరిపుత్రికల.. అగచాట్లు



వసతి గృహంలో రెండు మరుగుదొడ్లు

అద్దె భవనంలో కొనసాగుతున్న గిరిజన కళాశాల బాలికల వసతి గృహం

వసతిగృహాల్లో కష్టాల్లో మగ్గుతున్న ఆడబిడ్డలు
90 మందికి రెండు బాత్‌రూములే..
అందుబాటులో ఉండని వార్డెన్
అద్దె భవనంలో విద్యార్థినుల సతమతం
పట్టించుకోని అధికారులు, పాలకులు

వార్త 7లో..

'హరితహారం' ఉద్యమంలా చేపట్టాలి



సమీక్షలో మంత్రి మహేందర్‌రెడ్డి, కలెక్టర్ దివ్య

- గడవులోగా 'మిషన్ భగీరథ' పనులను పూర్తి చేయాలి..
- రోడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి
- పాఠశాలలు, వసతి గృహాల నిర్మాణానికి అవసరమైన స్థలాలు కేటాయించండి
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా సమీక్షలో మంత్రి మహేందర్‌రెడ్డి

7

ప్రభుత్వాస్పత్రికి రోగుల తాకిడి

- ప్రతిరోజు 1500 మంది ఔట్ పేషెంట్లు
- జూన్ నెలలో 440 ప్రసూతీలు
- ఆస్పత్రిలో అధునాతన పరికరాలు
- రోగుల్లో పెరిగిన విశ్వాసం



వైద్యం కోసం క్యూలో పేషంట్లు

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

యువతకు 'ఉపాధి'

- డీఆర్డీఏ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ
- పరిశ్రమల్లో టెక్నికల్ యువతకు ఉపాధి కల్పనకు చర్యలు
- త్వరలో ఘట్‌కేసర్‌లో శిక్షణ కేంద్రం
- ప్రతీ మండలంలో జాబ్‌మేళా ఏర్పాటు
- డీఆర్డీవో కౌటిల్య

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)



జిల్లాలోని నిరుద్యోగ యువ తకు ఉద్యోగవకాశాలు కల్పిచేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లోని యువ తకు వృత్తిపరమైన కోర్సుల్లో శిక్షణను ఇప్పించి, పలు పరిశ్రమలో ఉద్యోగ వకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో జాబ్ మేళాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. యువతకు ఉపాధిపై డీఆర్డీవో కౌటిల్య 'ఆంధ్రజ్యోతి' ప్రతి నిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మేడ్చల్- మల్కాజ్‌గిరిజిల్లాలో పరిశ్రమలు అత్యధికంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో స్థానిక యువతీ యువకులకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతీ యువకులు ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సులు పూర్తిచేసి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నవారు చాలా మంది ఉన్నారు. గ్రామీణా భివృద్ధిశాఖ (డీఆర్డీవో) ఉద్యోగవకాశాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. వృత్తిపరమైన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటున్నాం. త్వరలోనే ఘట్‌కేసర్ మండలంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి ఉద్యోగవకాశాలు కల్పిచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ.రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నా హాలు చేస్తున్నాం. అదేవిధంగా స్థానికంగా ఉన్న పరిశ్రమల అవసరాల కనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు పాలిటెక్నిక్, ఐటీఐలు శిక్షణలు ఇవ్వాలని అధికారులు నిర్ణయించాం. ప్రతీమండల కేంద్రంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతను గుర్తించి వారి విద్యార్హతల ఆధారంగా శిక్షణ ఇప్పించి ఉద్యోగవకాశాలు కల్పిచేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తు న్నాం. ఏడో తరగతి నుంచి ఆపై చదువుకున్న యువతీ యువకులు ఉద్యోగవకాశం కల్పిచేందుకు డీఆర్డీఏ ఆధ్వర్యంలో శిక్షణలు ఇవ్వనున్నాం. ఈ శిక్షణ కేంద్రాల్లో విద్యార్హతలను బట్టి అభ్యర్థుల కు ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణలు ఇవ్వనున్నారు. ఏడు నుంచి పదో తరగతి పూర్తి చేసిన అభ్యర్థులకు షాపింగ్‌మాల్స్, షోరూంల్లో పని చేసేందుకు, ఇంటర్ చదవిన అభ్యర్థులకు మల్టీమీడియా, డెటా ఎంట్రీ, వెబ్ డిజైనింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. డిగ్రీ ఆపై చదవిన అభ్యర్థులకు అకౌంట్స్ ట్యాలీ, సైన్స్ అభ్యర్థులకు ఆరోగ్యపరమైన, ల్యాబ్స్ తదితర విభాగాల్లో ట్రైనింగ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

వ్యాయామ విద్యపై
నిర్లక్ష్యపు నీడలు

- ఆటలకు నోచుకోని విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



పాఠశాల క్రీడల్లో విద్యార్థులు (ఫైల్)

పెద్దేముల్ : చదువంటే కేవలం పుస్తకాలను కుస్తీపట్టడమే కాదు. క్రీడలు కూడా విద్యలో భాగం కావాలని పలువురు పేర్కొంటున్నారు. విద్యాకమిటీలు సైతం ఇదే విషయాన్ని చెపుతున్నాయి. అయినా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు. మానసిక వికాసానికి పాఠాలు ఎంత ముఖ్యమో, శారీరక వికాసానికి ఆటలూ అంతే ముఖ్యం. అందుకే ప్రతిరోజూ ఆటల పీరియడ్‌ను విద్యావేత్తలు పాఠ్య ప్రణాళికలో భాగం చేశారు. విద్యార్థు లతో వ్యాయామం చేయిం చాలన్నా, వారితో ఆటలు ఆడించాలన్నా పాఠశాలలో పీఈటీ తప్పనిసరిగా ఉండాలి. కానీ వికారాబాద్ జిల్లాలో ఆపరిస్థితి కనిపించడం లేదు.

పెద్ద సంఖ్యలో పోస్టుల ఖాళీ

వికారబాద్ జిల్లా వ్యాప్తంగ చాలా పాఠశాల ల్లో పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి 100 మంది విద్యార్థులకు ఒక పీఈటీ ఉండాల్సి ఉన్నా ప్రస్థుతం ఎక్కడ అమలు కావడం లేదు. ప్రాథ మిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అయితే అసలు పీఈటీలే కనిపించడం లేదు. ఉదాహరణకు పెద్దే ముల్ మండలంలో ఐదు ప్రాథమికోన్నత, తొమ్మిది జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి.

అయితే 9జిల్లా పరి షత్ పాఠశాలలకు గాను కేవలం 4గురు మాత్ర మే పీఈటీలు పనిచేస్తున్నారు. ప్రాథమికోతన్న పాఠ శాలల్లో అసలుకే పీఈటీలను నియమించలేదు. ఒక మండలంలో ఇలాంటి పరిస్థితి ఉంటే జిల్లా వ్యాప్తం గా ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

పీఈ సెట్ కోసం పోటాపోటీ

ప్రభుత్వం ఇటీవల వ్యాయామవిద్యలో ప్రవేశాల కోసం నియమించిన పరీక్షలకు జిల్లా నుంచి సుమారు 10వేల మందికి పైగా విద్యార్థులు ఇందులో పాలొన్నట్లు తెలుస్తోంది. పీఈసెట్ కోసమే ఈస్థాయిలో పోటీ ఉంటే ఉద్యోగాల కోసం ఆశగా ఎదిరిచూస్తున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. కానీ సర్కారు పోస్టులను మాత్రం భర్తీ చేయడం లేదు. పైగాకోర్సుల్లో మరింతమందిని తీసుకుంటూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి.

అసంబద్ధంగా ఎంపిక

పీఈటీ పోస్టుల భర్తీకి ప్రస్థుతం అనుసరిస్తున్న విధానం అసంబద్ధంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్హులకు అన్యాయం జరుగు తున్నదనే వాదనలు లేకపోలేదు. గతంలో డీఎస్సీ ద్వారా పీఈటీ పోస్టులను భర్తీ చేసేవారు. శారీరక నైపుణ్య పరీక్ష రాతపరీక్ష ద్వారా ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ ఈవిధానాన్ని పూర్తిగా మార్చారు. ప్రస్థుతం రాతపరీక్ష ద్వారా పీఈటీలను ఎంపిక చేస్తున్నారు. అర్హత లేని వారిని ఎంపిక చేస్తే విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి



పాఠశాలల్లో వెంటనే పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనంగా రెండో పీఈటీ పోస్టును భర్తీ చేయాలి. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఒకే ఉపాధ్యాయుడు వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దలేకపోతున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విధిగా పీఈటీలను నియమించి క్రీడాకారులను వెలికితీయాలి.

- ఎన్.హరిక్రిష్ణ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కన్వీనర్ (పీఈటీ)

వ్యాయామ విద్యకు పెరుగుతున్న క్రేజీ



ఇటీవలి కాలంలో వ్యాయామ విద్యపట్ల యువకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈరంగంలో స్థిరపడే అవకాశాలుండమే ఇందుకు కారణం. ప్రభత్వం వెంటనే అన్ని పాఠశాలల్లో పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ చొప్పున ఉండాలన్నప్పుడు వందమంది విద్యార్థులకు ఒక పీఈటీ కావలనుకోవడం సమంజసమే కదా.

- గంగయ్య (పీఈటీ)

భక్తి

భక్తుల కొంగు బంగారం.. శేషసాయి మందిరం

షాద్‌నగర్‌టౌన్: షాద్‌నగర్ పట్టణ శివారులోని శ్రీ శేషసాయి మందిరం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నది. సుమారు 15 సంవత్సరాల క్రితం ఈ ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ విజయ్‌కుమార్, శారద దంపతులు పూనుకున్నారు. అనంతరం పలువురు దాతల సహకారంతో ఆలయం పూర్తి స్థాయిలో నిర్మాణం జరుపుకున్నది. ఈ ఆలయం ఆవరణలో గణపతి, దత్తాత్రేయ ఆలయాలు కూడా ఉన్నాయి. ప్రతి గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దాతల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీరామనవమికి సీతారామ కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. గురుపూర్ణిమతో పాటు పలు పర్వదినాల సమయంలో ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి. అలాగే తరచూ ఉచిత కంటి వైద్య, వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు. గతంలో ముగ్గురు పేద మహిళలకు కుట్టు మిషన్లు, మరో పేదకు ట్రైసైకిల్‌ను అందించారు. పాత జాతీయ రహదారిపై ఉన్న ఈ ఆలయానికి పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. శేషసాయిని మనసారా పూజిస్తే అన్నీ శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.


కొలువుదీరిన శేషసాయి

ఉద్యోగపర్వం

ఉద్యోగాలను తొలగించే యత్నం చేస్తున్నారు

- సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కవిత



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : తెలంగాణ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలను ఊడవీకేందుకు యత్నిస్తుంది. మధ్యాహ్న భోజన కార్మికులు తమకు వేతనాలు పెంచాలని రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేసినందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులపై కక్ష కట్టింది. మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి అక్షయపాత్ర సంస్థకు అప్పగించాలని చూస్తుంది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ తరపునా ఉద్యమించాల్సి ఉంటుంది. స్వచ్ఛంద సంస్థకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగిస్తే పిల్లలకు నాసిరక భోజనంతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. ఎంతో మంది కార్మికులు దీనిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. అంగన్‌వాడి, ఆశావర్కర్లకు ప్రభుత్వం వేతనాలు పెంచటం హర్షణీయం. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి.

కాంగ్రెస్‌లో కోవర్టులున్నారు

● మంత్రి కోవర్టులు గ్రామాల్లోకి వస్తే వెళ్లగొట్టండి
● ప్రభుత్వం మాయమాటలతో కాలం గడుపుతోంది
● రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ భూస్థాపితమే
● రాష్ట్రంలో ఇక్కడి నుంచే కాంగ్రెస్ విజయ ప్రస్థానం ప్రారంభం కావాలి
● తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్


జీవన్గిలో మాట్లాడుతున్న తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.రమేష్

బషీరాబాద్: కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గం కోవర్టుగా తయారై మంత్రి మహేందర్‌రెడ్డికి ఏజెంట్‌గా పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎం.రమేష్ ఘాటుగా స్పందించారు. బుధవారం బషీరాబాద్ మండలంలోని రెండు రోజుల మహరాజుల కుటుంబ ఐక్యత యాత్రను జీవన్గి, గంగ్వార్, నవాంద్గి, ఇందర్‌చెడ్, మైల్వార్ తదితర గ్రామాల్లో కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ వర్గం గ్రామాల్లో పర్యటిస్తుందని, వారి కల్ల బొల్లి మాటలు నమ్మకుండా గ్రామాల్లోకి వస్తే వెళ్లగొట్టాలని అన్నారు. ఎలాగైనా కాంగ్రెస్‌ను ఓడించాలని పార్టీలో ఉన్న కొందరు కోవర్టులు మంత్రి మహేందర్‌రెడ్డితో జతకట్టి కుట్రకు తెరలేపారని విమర్శించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎం.రమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కానుందన్నారు. రాష్ట్రంలో మూడేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం దగుల్బాజీ పాలన నడిపిస్తుందన్నారు. అధికార పార్టీలోని నాయకుల్లో, ప్రజా ప్రతినిధుల్లో అసంతృప్తి ఉన్నదని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయో కాంగ్రెస్‌లో చేరుదామని చూస్తున్నారన్నారు. మహరాజుల కుటుంబ పాలన అంటే మీకు తెలుసునని, ఒక్కసారి రమేష్‌కు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే మా కుటుంబ సభ్యులమంతా రుణపడి ఉంటామని మాజీ ఎమ్మెల్యే నారాయణరావు అన్నారు. రాష్ట్రంలో తాండూరు నుంచి రమేష్ గెలుపుతో కాంగ్రెస్ విజయ ప్రస్థానం ప్రారంభం కావాలని మహరాజుల కుటుంబీకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రోహిత్, సీనియర్ నాయకులు ఎం.నరేష్, మాజీ జెడ్పీటీసీ రాకేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పు, పట్టణాధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, ఎంపీటీసీ నరేష్‌చౌహాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రామునాయక్, నాయకులు రాజరత్నం, పర్వత్‌పల్లి గోపాల్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, శివ ప్రసాద్, సాయిల్‌గౌడ్, ధన్‌సింగ్, ఖాలీద్, పవన్‌ఠాగూర్, మునీర్, మస్తాన్, మాజీ సర్పంచ్ రాజన్‌గౌడ్, వీరారెడ్డి, జగన్, రాము పాల్గొన్నారు.

ఎక్మాయిలో రైతు ఆత్మహత్య

బషీరాబాద్: అప్పుల భారంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బషీరాబాద్ మండలంలో బుధవారం జరిగింది. ఎక్మాయి గ్రామానికి చెందిన పోషమొళ్ల శామప్ప(35) తనకున్న కొద్దిపాటి పొలంతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్నేళ్లుగా పంటలు సక్రమంగా పండటం లేదు. ఏదైనా పని చేసుకుందామన్నా దొరక్కపోవడంతో, అప్పుల ఒత్తిడి పెరిగి తీవ్ర మనస్థాపంతో బతుకీడుస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లోని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన అతడి భార్య స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే శామప్ప మృతి చెందాడు. అతడికి రూ.1.50లక్షలు బ్యాంకు అప్పులతోపాటు ప్రైవేటుగా రూ.లక్ష అప్పులున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారం కిందట బ్యాంకు అధికారులు అప్పులకు సంబంధించి నోటీసు జారీ చేసినట్లు మృతుడి భార్య వాపోయింది. అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షర్ఫొద్దీన్ తెలిపారు.

ఉరేసుకుని బాలిక..


వసంత(ఫైల్)

అనంతగిరి: సిమ్ కార్డు విషయంలో పక్కింటి వారు దూషించి చేయి చేసుకోవడంతో ఓ బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పట్టణ పరిధిలోని వెంకటాపూర్‌లో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పరుశురాం కుమార్తె వసంత(13) తాండూర్‌లోని కస్తుర్బా పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఇటీవల అనారోగ్య కారణాలతో ఇంటి వద్దే ఉంటుంది. మంగళవారం తల్లిదండ్రులు కూలికి వెళ్లడంతో బాలిక ఇంటి వద్ద ఒంటరిగా ఉంది. సిమ్‌కార్డు పోయిందన్న విషయంలో పొరుగింటికి చెందిన ఓ మహిళ వసంతను దూషించి చేయి చేసుకుంది. దీంతో మనస్థాపానికి గురై అవమానాన్ని తట్టుకోలేక వసంత ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూడగా బాలిక శవమై కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తండ్రి పరుశురాం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పూడూరు: పంటి నొప్పి భరించలేక ఓ వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. చన్‌గోముల్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం పూడూరు మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన సుల్తానా బేగం(65) కొంత కాలంగా తీవ్రమైన పంటినొప్పితో బాధపడుతోంది. గత నెల 26న పంటి నొప్పి బాధ భరించలేక ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అదుపు తప్పి ఆటో బోల్తా..


బోల్తాపడిన ఆటో గాయపడిన మహిళ

కొడంగల్‌రూరల్: కూలీలను తీసుకువెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తాపడిన సంఘటనలో అయిదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హస్నాబాద్ అనుబంధ గ్రామమైన ఆలేడ్ గ్రామానికి చెందిన అంజిలయ్య 15 మంది కూలీలను చిట్లపల్లి గ్రామానికి వరి నాట్ల కోసం తీసుకువెళ్తున్నాడు. ఈ క్రమంలో హస్నాబాద్ శివారులో వెనక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఆటోను ఓవర్‌టెక్ చేసే క్రమంలో ఆటో డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో గడ్డమీది రాములు, దుద్యాలయాదమ్మ, తిరుపతమ్మ, గడ్డమీదిమంగమ్మ, ఆటో డ్రైవర్ అంజిలయ్యకు తీవ్ర గాయాలు కాగా మిగతా పది మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం 108 వాహనంలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తల్లిపాల విశిష్టతపై చైతన్యం తేవాలి

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోత్స్న


మాట్లాడుతున్న స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోత్స్న

పరిగి: తల్లిపాల విశిష్టత గురించి ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోత్స్న అన్నారు. తల్లి వారోత్సవాలపై బుధవారం పరిగి మండల పరిషత్‌లో అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు తల్లిపాలకు మించి మరే ఆహారం లేదన్నారు. పుట్టిన పిల్లలకు ఎంతకాలం వీలైతే అంత వరకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా దీర్ఘకాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తల్లి పాలవారోత్సవాలను వాడవాడలా నిర్వహించాలని సూచించారు. పిల్లలు పుట్టగానే తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీ మహిళలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి రోజు రెండు పూటల కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో పరిగి సీడీపీవో ప్రియదర్శిని, జడ్పీటీసీ ఎస్‌పి పద్మమ్మ, సర్పంచ్ వియమాల, ఎంపీటీసీ మునీరు, సూపర్‌వైజర్లు సరళ ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి హన్మంత్‌రావు

వికారాబాద్ అర్బన్: క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థుల వివరాలను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి హన్మంత్‌రావు ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 11న శామీర్‌పేట మండలం హకీంపేటలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థుల పేర్లు విడుదల చేశారు. బాలుర విభాగంలో ముజాయిత్‌పూర్‌కు చెందిన బళ్ల అభివర్షిత్, వికారాబాద్ నుంచి కుక్కింద కార్తిక్ గౌడ్, పి.విజయ్, కె.శ్రీతేజ, ఏ.ఈశ్వర్‌చంద్ర, ముడావత్ రఘురామ్, కుల్కచర్ల నుంచి ఈడిగోళ్ల రేవంత్‌కుమార్, పి.శివనందు, మేకల చెన్నయ్య, బి.కృష్ణ, బిర్ల చందు, ఈ.పరమేష్, ధారూరు నుంచి ఎం. సాయిచరణ్‌రెడ్డి, జిన్‌గుర్తి నుంచి బీజే అభిషేక్, సాయిపూర్ ఆర్‌పి.నాయక్, దోమ ఏ.శివకుమార్, పెద్దేముల్ నుంచి బాసుపల్లి నవీన్‌కుమార్, యాలాల్ నుంచి వర్త్య గణేష్, నవాబుపేట కావలి విష్ణుతేజ, అరవింద్, బాలికల విభాగంలో కుల్కచర్ల నుంచి గుండాల తేజస్విని, ఎం.సిందుజా, ఎస్.శిరీష, సిందు, చందన, ఆర్.శ్రీదేవి, కె.నిఖిత, పాల గౌతమి, పి.వరలక్ష్మి, తాండూరు నుంచి ఎం.ప్రణయ, ప్రసన్న, పెద్దేముల్ పి.కే సునీత, షాయితా అంజూమ్, ధారూరు నుంచి రాథోడ్ పూజ, వికారాబాద్ నుంచి ఎం.సంజన, దుంద్యాల లక్ష్మయ్య, బషీరాబాద్ నుంచి శ్రీదేవిలు ఎంపికయ్యారన్నారు. వీరికి 11, 12 తేదీలలో రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

టపాసులు పేలి ఇల్లు దగ్ధం

అనంతగిరి: ఇంట్లో ఉంచిన టపాసులు ప్రమాదవశాత్తు నిప్పు రాజేసుకోవడంతో ఇళ్లు దగ్ధం అయిన సంఘటన వికారాబాద్ పట్టణంలో బుధవారం జరిగింది. రామయ్యగూడ ఎమ్ఐజీ కాలనీకి చెందిన రాములు మొదటి అంతస్తులో టపాసులు దాచి ఉంచాడు. బుధవారం ప్రమాదవశాత్తు వాటికి నిప్పంటుకోవడంతో పేలాయి. అయిదు నిమిషాల పాటు పెద్ద శబ్దం రావడంతో చుట్టు పక్కల ఇళ్లలోంచి ప్రజలు పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న చిన్ని చిన్న వస్తువులు కాలిపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేశారు.


మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

కలపను అక్రమంగా తరలిస్తున్న

లారీ పట్టివేత

బొంరాస్‌పేట్: మండలం నుంచి అక్రమంగా కలపను రవాణా చేస్తున్న లారీని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి గౌరారం పరిధిలో అక్రమంగా కలప లోడ్ చేస్తున్న ఏపీ 12 టీ 5204 నెంబర్ గల లారీని పోలీసులు పట్టుకున్నారు. బుధవారం అటవీ శాఖ అధికారులకు ఆ లారీని అప్పగించారు. లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు అటవీ శాఖ అధికారి సంజీవ్‌రావు తెలిపారు.

ఉపాధి హామీ కూలీలు జాబ్‌కార్డుకు ఆధార్‌కార్డు జతపర్చాలని దోమ ఉపాధి హామీ ఏపీవో నర్సింలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల నుంచి జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతాలను సేకరించారు. ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలు తప్పకుండా జాబ్‌కార్డుకు ఆధార్ నంబర్‌ను లింక్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. - దోమ



ఇంటర్వ్యూ



భూములు విక్రయిస్తే
కొనుగోలు చేస్తాం
తహసీల్దార్ శ్రీనివాస్‌శంకర్

కులకచర్ల: రైతులు విక్రయిస్తే ప్రభుత్వం భూములు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని తహసీల్దార్ శ్రీనివాస్ శంకర్ తెలిపారు. ఈ-పాస్ విధానంతో రేషన్ షాపుల ద్వారా బియ్యం సరఫరా సక్రమంగా జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా బ్యాంక్ ద్వారా పంట రుణాలు రెన్యూవల్ చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్ర: రైతులు భూములు విక్రయిస్తే కొనుగోలు చేస్తారా..?

జ: రైతులు భూములు విక్రయిస్తే కొనుగోలు చేసి దళితులకు పంపిణీ చేస్తాం. రైతులకు అనుకూలమైన ధర చెల్లిస్తాం.

ప్ర: ఈ-పాస్ విధానం వల్ల బియ్యం పంపిణీలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లున్నాయి.. ఏ చర్యలు తీసుకుంటున్నారు.?

జ: ఈ-పాస్ విధానం వల్ల అక్కడక్కడ సిగ్నల్ లేక ఇబ్బందులు తలెత్తాయి. అందుబాటులో ఉన్న సిమ్‌కార్డును ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేయించాం. ఇక ముందు ఇబ్బందులు కలుగకుండా చూస్తాం.

‘పాడి’కి ప్రోత్సాహం అందేనా.?



పాడి పశువులు (ఫైల్)

పూడూరు: ఏ రంగమైన అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నుంచి తగినంత ప్రోత్సాహం ఉండాల్సిందే. వ్యవసాయం, పాడిపరిశ్రమనే నమ్ముకుని బతుకుతున్న వారికి ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం కరువైందని ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. పాడి పరిశ్రమ రోజు రోజుకు క్షీణించిపోతుందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుపోషణ చేపట్టే రైతులకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటున్నారు. పూడూరు మండల వ్యాప్తంగా రైతులు వ్యవసాయంతో పాటు పాడి పోషణ చేపడుతున్నారు. అయితే గతంలో పాడి రైతులకు ప్రభుత్వం పశుక్రాంతి ద్వారా పాలిచ్చే పాడి, గేదెలను రాయితీపై అందించారు. అదే విధంగా పశువులకు ఉచిత బీమా, సబ్సిడీ దాణాలతో పాటు రాయితీపై పశువులకు పలు రకాల మందులు, క్యాల్సీయం వంటివి పశు సంవర్ధక శాఖ ద్వారా అందజేసేవారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో ఎంతో మంది రైతులు, నిరుద్యోగులు పాడిపోషణ చేపట్టేందుకు ఆసక్తి చూపేవారు. అయితే ఇటీవల కాలంలో పాడిపోషణ పెను భారంగా మారింది. ప్రభుత్వం పశువుల బీమా పథకాన్ని కొన్ని నెలలుగా పూర్తిగా నిలిపివేసింది. పశువుల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది లేక అత్యవసర సమయంలో పశువులకు వెద్యసేవలు కరువయ్యాయి. పాలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు. అదే విధంగా సబ్సిడీపై దాణా, క్యాల్సీయం వంటి వాటిని పాడి రైతులు ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపురించింది. అప్పు చేసి కొనుగోలు చేసిన పాడిపశువులు అనారోగ్య కారణాలతో మృత్యువాత పడడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 2వేల పైగా పాడి పశువులు ఉన్నాయి. అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మండలంలో పాలిచ్చే పశువులు మృత్యువాత పడి పది మంది రైతులు సుమారు రూ. 6లక్షల మేర నష్టపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాడిరైతుల అభ్యున్నతికి కృషి చేయాలని, పశుక్రాంతి పథకంతో పాటు, పశువుల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయా గ్రామాల పాడి రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



పాడిపోషణ చేపట్టే రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి. రాయితీపై పాడిపశులతో పాటు దాణా అందజేయాలి. ప్రభుత్వమే బీమా సౌకర్యం కల్పించాలి. పశువైద్య కేంద్రాలలో ఎల్లప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలి.

- మల్లయ్య, రైతు రేగడిమామిడిపల్లి

క్రీడాకారుల అభివృద్ధికి కృషి
ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



మినీస్టేడియంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పరిగి: క్రీడాకారుల అభివృద్ధికి తనవంతుగా సహాయ సహాకారాలు అందిస్తానని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని నెం-1 స్కూల్ సమీపంలోని మినీస్టేడియంలో అండర్-14, అండర్-17 జోనల్ స్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. మినిస్టేడియంలో ఎమ్మెల్యే కోటా కింద రూ. 12 లక్షలు మౌలిక వసతుల కోసం కేటాయిస్తున్నట్లు తెలియజేశారు. జోపల్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయమాల, పీఈటీ గాంగ్యానాయక్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను గుర్తించేందుకే
సూచిక బోర్డులు ఏర్పాటు

కులకచర్ల: ఉపాధి పనులను గుర్తించేందుకే పనులు జరిగిన ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీవో మల్లికార్జున్ తెలిపారు. మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామ పరిధిలో ఓ రైతు పొలంలో ఉపాధి హామీ పథకంలో ఫారంపాండ్ పనులు చేపట్టారు. పనులు జరిగిన ప్రదేశంలో బుధవారం సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. చేపట్టిన ఉపాధి పనులు గుర్తించేందుకే పనులు జరిగిన ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మండల పరిధిలో 500 పనులు గుర్తించామని, పని ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే 1500 వ్యక్తిగత మరుగు దొడ్లు, వంట గదుల నిర్మాణాల దగ్గర గోడలపై సూచిక బోర్డులు లిఖిస్తున్నామని తెలిపారు.



వెంకటాపూర్‌లో ఏర్పాటు చేసిన సూచిక బోర్డు

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి
ఎంపీపీ అరుణ



మొక్కను నాటుతున్న ఎంపీపీ తదితరులు

కులకచర్ల: మొక్కలు నాటడం వల్ల గ్రామాలు పచ్చగా మారుతాయని ఎంపీపీ అరుణ తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ముజాహిత్‌పూర్ గ్రామ దాష్యానాయక్ తండాలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. నాటుతున్న మొక్కలను బతికించుకున్నప్పుడే హరితహారం విజయవంతం అవుతుందన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు తమ ఇంటి పరిసరాల్లో పండ్ల మొక్కలు నాటుకోవాలన్నారు. రైతులు తమ భూముల్లో మొక్కలు నాటుకోవాలని, వాటి సంరక్షణకు డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ లావణ్య, ఏపీవో మల్లికార్జున్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇంటి పార్టీ కర పత్రం విడుదల

పరిగి: 10న తెలంగాణ ఇంటి పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిగి అంబేద్కర్ చౌరస్తా దగ్గర దీక్ష చేపడుతున్నట్లు తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రామన్న పేర్కొన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలో వివిధ కులసంఘాల నాయకులతో కలసి దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, సామాజిక తెలంగాణ సాధనతోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి సాధ్యమని యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు సామాజిక స్పృహతో అందరు కలసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, క్రిష్ణ, శ్రీనివాస్, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

‘సీలింగ్ భూములను పేదలకు పంపిణీ చేయాలి’

పూడూరు: ప్రభుత్వ, సీలింగ్ భూములను పేదలకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూడూరు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ప్రభుత్వ సీలింగ్ భూములు అన్యాక్రాంతమైనాయాన్నారు. అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూమి లేని నిరుపేదలకు పంచాలన్నారు. అదే విధంగా ఏళ్లుగా ఖాస్తు చేస్తున్న రైతులపై అటవీ అధికారులు వేధింపులు మానుకోవాలన్నారు. అదే విధంగా సన్న, చిన్నకారు రైతులు ఇతరుల భూములను కౌలుకు వేసుకున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. హరితహారంలో పనిచేసిన ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు చెల్లించాలన్నారు. మేట్ల పారితోషకం రూ3 నుంచి రూ.6కు పెంచి వారి పెండింగ్ బకాయిలు ఇవ్వాలన్నారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వ్యకాస మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా సురేష్ లను ఎంపిక చేశారు. ఈ కార్యమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు రవీందర్, వెంకటేష్, రాము పాల్గొన్నారు.

ముమ్మరంగా
పీఆర్‌టీయూ సభ్యత్వాలు

పరిగి: పీఆర్‌టీయూ సభ్యత్వం పొందేందుకు ఉపాధ్యాయులు ఉత్సాహం చూపుతున్నారని పరిగి మండల అధ్యక్ష, కార్యదర్శులు వినయ్‌కుమార్, వీరేశం పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండల పరిధిలోని మాదారం, ఖుదావందపూర్, చిట్యాల్, రాపోల్, బసిరెడ్డిపల్లి, కాళ్లపూర్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం జూనియర్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులను ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చి భర్తీ చేయాలన్నారు. అదే విధంగా సీపీఎస్ అంతమయ్యే వరకు పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ క్రిష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఉస్మాన్‌అలీ, మధుసుధన్, శ్రీనివాస్, రఘువీర్, నాయకులు పాల్గొన్నారు.

‘ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలి’

పూడూరు: ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యంగ్‌లీడర్స్ మండల కో-ఆర్డినేటర్ సత్యం పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 120 మందికి రక్త పరీక్షలు నిర్వహించి రక్తవర్ణ నమోదు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. శ్రీ సాయిరామ్ యువజన సంఘం అధ్యక్షుడు ఎం.వీరేష్, శ్రీనివాస్, మల్లేష్, చన్‌గోముల్ పోలీసులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళల కలశపూజలు

పరిగి: శ్రావణమాసం పురస్కరించుకుని ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ మేఘమాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు పరిగిలోని శ్రీకన్యకాపరమేశ్వరిమాత దేవాలయం నుంచి 102 కలిషాలతో పట్టణంలో ఊరేగింపును నిర్వహించారు. అనంతరం దేవాలయంలో 102 వెండి నాణెలతో అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మేఘమాల మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అవసరమని పేర్కొన్నారు. ఎవరైనా సంపాదించినదాంట్లో కొంత భాగాన్ని సమాజ సేవకు ఖర్చు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ నాయకులు మలిపెద్ది రాధ, పద్మజ, వనజ, రాజేశ్వరి, విజయలక్ష్మీ పాల్గొన్నారు.



కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



వివాహాది వేడుకలో పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితర నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని అంగడిరైచూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ అధ్యక్షుడు ఆర్.బస్వరాజ్ కుమార్తె ఉమ వివాహం ఉమామహేశ్వర్‌తో బుధవారం స్థానిక రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్ హాలులో జరిగింది. వివాహ మహోత్సవానికి మంత్రి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, ఎన్నలబాస్కర్, మధుసూదన్‌యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. - కొడంగల్

తెల్ల బంగారం వైపు రైతన్న చూపు..

● పత్తిసాగుకు రైతుల ఆసక్తి
● 23వేల 670 ఎకరాల్లో సాగు

దౌల్తాబాద్: మండలంలో రైతులు గతేడాది కంటే అత్యధికంగా పత్తి పంటను సాగు చేశారు. నీటి సౌకర్యం లేకపోవడంతో మండలంలో రైతులు పత్తి పంట వైపు మొగ్గు చూపుతున్నారు. వర్షాధారిత పంటలపై ఆధార పడి జీవిస్తున్న రైతులు పత్తి, కంది పంటలను అత్యధికంగా సాగు చేస్తున్నారు. మండలంలో 14వేల 427 మంది రైతులకుగాను 23వేల 670 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఆశాజనంగా పత్తి ధరలు ఉండవని ప్రచారం చేయడంతో గతంలో సాగు విస్తీర్ణం తగ్గింది. ప్రస్తుతం ఇతర పంటలకు ధరలు లేకపోవడంతో గతం కంటే ఈ ఏడాది పత్తిని ఎక్కువగా సాగు చేశారు. దీంతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబర్చారు. గత సంవత్సరం పంటలకు చేసిన బీమా రైతులకు అందకపోవడంతో ఈ సారి అదే పరిస్థితి ఉంటుందని భావించిన రైతులు పత్తి వైపు మొగ్గు చూపారు.

● మద్దతు ధరపైనే రైతుల ఆశలు..

గత సంవత్సరం పత్తి ధర క్వింటాలుకు రూ.5వేల 200 నుంచి రూ.6వేల వరకు పత్తి ధర పలికింది. దీంతో ఈ ఏడాది రైతులు అధికంగా మండలంలో పత్తిని సాగు చేశారు. ప్రస్తుతం పంట బాగుండటంతో మద్దతు ధరపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఈ ఏడాది తెల్లబంగారానికి ఆశించిన ధర ఉంటుందని రైతులు భావిస్తున్నారు. మూడేళ్లగా పంటకు ధర రాకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ప్రభుత్వం అందించే మద్దతు ధరపైనే ఆశలు పెట్టుకున్నట్లు రైతులు చెబుతున్నారు.



బిచ్చాల్‌లో సాగు చేసిన పత్తి

'సమస్యల సాధన కోసం పోరాటం'



ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

కొడంగల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని సంఘం నాయకులు రాము, రమేశ్, లక్ష్మణ్ తదితరులు అన్నారు. బుధవారం స్థానిక ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం ముందు నిరసన తెలుపుతూ విధులు నిర్వహించే వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 1998లో నాన్‌టెక్నికల్ పోస్టులకు ఎస్పీయం కార్మికులను తీసుకున్న విధంగా ప్రస్తుతం పనులు చేస్తున్న వారిని తీసుకోవాలన్నారు. 2006లో నోటిఫికేషన్ అర్హత పొందిన కార్మికులు ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత పొందినా ఈపీఎస్, ఈఎస్ఐ లేదని సాకుతో ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. వయసు, చదువుతో సంబంధం లేకుండా సంస్థనే నమ్ముకొని 30 సంవత్సరాలుగా పని చేస్తున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఆందోళనలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల కల.. సాకారమైన వేళ



విద్యుత్ శాఖ ఏఈకి మిఠాయిలు తినిపిస్తున్న సిబ్బంది

బొంరాస్‌పేట్: విద్యుత్ శాఖలో 20 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బంది కల ఎట్టకేలకు ఫలించింది. కాంట్రాక్టు విద్యుత్ కార్మికులకు రెగ్యులరైజ్ చేస్తున్నట్లు జీఓ రావడంతో బుధవారం సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ సాంబయ్యకు రెగ్యులరైజ్ అయిన సిబ్బంది మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది జీ.సాయికుమార్, లక్ష్మయ్య, అశోక్, ఆంజనేయులు, శ్రీనివాసులు, మొగులయ్యతో పాటు దుద్యాల, హంసన్‌పల్లి పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

కొడంగల్: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీ బాలింతలకు వివరించారు. బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా అందిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు హఫీజ, ఉమారాణి, సంతోషిమాత, రామలక్ష్మీ, వెంకటమ్మ, శాంత, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో...

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని సర్పంచ్ జ్యోతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని మెట్లకుంట, రేగడిమైలారం, ఏర్పుమళ్ల గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మెట్లకుంట గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, సర్పంచ్ జ్యోతి గర్భిణి బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలతో పాటు తల్లిపాలు అందించడంతో బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అన్నారు. తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంతో పాటు తెలివితేటలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, లక్ష్మీ, అనిత, కవిత, పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

'వికలాంగులకు బస్‌పాస్‌లు అందేలా చర్యలు'

కొడంగల్‌రూరల్: వికలాంగులకు బస్‌పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పరిగి ఆర్టీసీ డీపో అధికారులు ప్రతాప్, రఘుపతి అన్నారు. బుధవారం స్థానిక మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన శిబిరంలో మండలంలోని 101 మంది వికలాంగులు హాజరై బస్‌పాస్‌ల కోసం సదరమ్ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు, ఫోటోలను అధికారులకు అందించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసి సోమవారం బస్‌పాస్‌లు అందిస్తామని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏపీయం వెంకన్న, వికలాంగుల సంఘం సీసీ మోనమ్మ, ఆయా గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో బయోమెట్రిక్ విధానం అమలు

కొడంగల్‌రూరల్: మండల పరిధిలోని అంగడిరైచూర్ ప్రభుత్వాసుపత్రిలో బయోమెట్రిక్ విధానం ప్రారంభమైంది. మంగళవారం నుంచి ప్రారంభమైన బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరును నమోదు చేశారు. ఉదయం, సాయంత్రం రెండు విడతలుగా బయోమెట్రిక్ ద్వారా హాజరును నమోదు చేస్తున్నట్లు వైద్యాధికారిణి సరస్వతి తెలిపారు.



హాజరు నమోదు చేస్తున్న వైద్యులు

'రైతులకు నష్టపరిహారాన్ని అందించాలి'

బొంరాస్‌పేట్: ఖరీఫ్‌లో కష్టపడి పంటలను సాగు చేసిన రైతులకు వరుణుడు కరుణించకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరవెంకటయ్య అన్నారు. బుధవారం ఆయన మెట్లకుంట పరిధిలోని పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంరాస్‌పేట్, కోస్గి, కొడంగల్, మద్దూర్, దౌల్తాబాద్ మండలాలు ప్రధానంగా వ్యవసాయ ఆధారిత పంటలపై ఆధారపడినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో సాగు చేస్తున్న పెసర, మినుము, బెబ్బెర్లు పూత దశలో ఎండిపోయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బాబయ్యనాయుడు, నాగరావు, కృష్ణయ్య, అంజిలప్ప, ఆనందం, రాములు, నర్సిములు, ఆలం, రైతులు రామయ్య, అంజిలయ్య, మహిళా రైతులు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

'మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి'

కొడంగల్: మొక్కలను నాటడంతో పాటు సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలు రామలక్ష్మీ, హఫీజ, వెంకటమ్మ తదితరులు అన్నారు. హరితహారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో పాఠశాల, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల దగ్గర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటుతూ సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు శాంత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు బీజాన్‌బీకి పింఛన్ మంజూరు



చెక్కును అందజేస్తున్న సబ్‌కలెక్టర్

కొడంగల్: సాంకేతిక లోపం కారణంగా నిలిచిపోయిన వికలాంగుల పింఛన్ ఎట్టకేలకు తిరిగి మంజూరైంది. నెలల తరబడి కార్యాలయం చుట్టు తిరుగుతున్నా పింఛన్ అందడం లేదని ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. మండల పరిధిలోని రుద్రారంకు చెందిన బీజాన్‌బీకి వికలాంగుల పింఛన్ కింద మంజూరైన రూ.1,500 గత కొంత కాలంగా పొందుతుంది. సాంకేతిక లోపంతో గత 10 నెలలుగా పింఛన్ నిలిచిపోవడంతో ఆమె పలుమార్లు అధికారులకు విన్నవించింది. ఈ విషయంపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి సాంకేతిక లోపాన్ని సరిదిద్ది ఎట్టకేలకు 10 నెలలకు సంబంధించిన రూ.15వేలను బీజాన్‌బీకి మంజూర్ చేశారు. పింఛన్ డబ్బుల చెక్కును సబ్‌కలెక్టర్ సందీప్ ఎకుమార్‌ఝా బుధవారం రుద్రారం గ్రామానికి చేరుకొని లబ్ధిదారురాలికి అందించారు. చెక్కును లబ్ధిదారురాలి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సంబంధిత వీఆర్‌ఓను ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్, వీఆర్‌ఓ రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాల తొలగింపు



సర్వే చేస్తున్న అధికారులు

బొంరాస్‌పేట్: యాద్గీర్-హైదరాబాద్ అంతరాష్ట్ర రోడ్డు విస్తరణ పనులు విడతల వారీగా ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు విస్తరణ కోసం సర్వేలు చేసి హద్దులు నిర్ణయించారు. తాజాగా విద్యుత్ అధికారులు రోడ్డుకిరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపుకు సర్వే చేపట్టారు. బుధవారం విద్యుత్ శాఖ ఏడీ, ఏఈ సాంబయ్య, విద్యుత్ సిబ్బంది నాగరాజ్ తదితరులు యాద్గీర్-హైదరాబాద్ అంతరాష్ట్ర రహదారిలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

వర్షాలు కురవాలని శివలింగానికి జలాభిషేకం

ధారూరు : వర్షాలు కురిపించాలని కోరుతూ బుధవారం ధారూరు వీరభద్రేశ్వర ఆలయంలో భక్తులు శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. గ్రామస్థులంతా బిందెలతో నీళ్లను తీసుకువచ్చి శివలింగంపై పోశారు. వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు ఎండుముఖం పడుతున్నాయి. దీంతో వర్షాలు కురిపించాలని శివలింగానికి జలాభిషేకం చేశారు.



అభివృద్ధి దిశగా 'గట్టెపల్లి'

- రూ.1.36కోట్లతో అభివృద్ధి పనులు
- 40వేల లీటర్ల మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకులు మంజూరు

ధారూరు : మండలంలోని గట్టెపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశలో ప్రయాణిస్తుంది. ఈ పంచాయతీ పరిధిలోని గ్రామాలు అభివృద్ధితో అందంగా కనిపిస్తున్నాయి. గట్టెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రాంపూర్ తండా, గట్టెపల్లి తండాలు అనుబంధ గ్రామాలుగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నుంచి మంజూరవుతున్న వివిధ పథకాల కింద రూ.1.36కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సర్పంచ్ పాండునాయక్ చేపట్టి పూర్తి చేశారు. ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నారు. సిమెంట్, బీటీ రోడ్లు, పంచాయతీ భవన నిర్మాణం, మురికి కాలువలు, పాఠశాల అంగన్‌వాడీ ప్రహరీ గోడల నిర్మాణాలు చేపట్టారు. తాగునీటి సమస్య తలెత్తకుండా సింగిల్ ఫేజ్ మోటార్లు, బోర్‌వెల్స్, నీటి ట్యాంకులను ఏర్పాటు చేయించారు. పంచాయతీ పరిధిలోని గట్టెపల్లి గ్రామంలో రూ.13లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులు కొనసాగుతున్నాయి. జడ్పీ, సీడీఆర్ఎఫ్, జనరల్ ఫండ్, ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.16.60లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మించారు. రూ.2లక్షలతో అంగన్‌వాడీ ప్రహరీ గోడను నిర్మించారు. రూ.6.50లక్షలతో తాగునీటి కోసం బోర్‌వెల్, పైపులైన్, నీటి ట్యాంకులను ఏర్పాటుచేశారు. రాంపూర్ తండాలో రూ.43లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.15లక్షలతో బీటీ రోడ్డు, రూ.2లక్షలతో మురికి కాలువల నిర్మాణం, రూ.1లక్షతో పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం, రూ.6.50లక్షలతో బోర్‌వెల్, పైపులైన్, నీటి ట్యాంకులను ఏర్పాటుచేశారు. గట్టెపల్లి తండాలో రూ.8 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.19లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. రూ.4లక్షలతో బోర్‌వెల్స్, పైపులైన్ నిర్మాణం పూర్తిచేశారు. కాగా గట్టెపల్లి, గట్టెపల్లి తండా, రాంపూర్ తండాకు ఒక్కొక్కటి చొప్పున మూడు 40వేల లీటర్ల మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకులు మంజూరయ్యాయి.


గట్టెపల్లి గ్రామం

అందరి సహకారంతో అభివృద్ధి



అందరి సహకారంతో గట్టెపల్లి పంచాయతీని అభివృద్ధి పరుస్తున్నాం. అనుబంధ గ్రామాలైన రాంపూర్, గట్టెపల్లి తండాల్లో సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు, తాగునీటి సమస్య, తలెత్తకుండా పంచాయతీ పరిధిలో పైపులైన్లు, పైపులైన్ నిర్మాణం, సింగిల్ ఫేజ్ మోటార్లు, మినీట్యాంకులు ఏర్పాటు చేసాం. సుమారు కోటి రూపాయలకు పైగానే నిధులను ఖర్చుచేసి పంచాయతీ అభివృద్ధి పనులను చేపట్టి పూర్తిచేసాం. రూ.13లక్షలతో కొత్తగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టాం. పదవీ కాలం పూర్తయ్యేలోపు పనులను పూర్తిచేసి మండలంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని సంకల్పంతో పనిచేస్తున్నా.

- పాండునాయక్, సర్పంచ్, గట్టెపల్లి


స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

పద్మనాభస్వామి సేవలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

అనంతగిరి : అనంతగిరి కొండల్లో కొలువైన అనంత పద్మనాభస్వామిని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బుధవారం దర్శించుకున్నారు. తాండూర్‌కు వెళుతున్న ఆయన అనంతగిరిలో ఆగారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు ఎల్లారెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

'రుబెల్లా వ్యాక్సిన్‌ను వేయించుకోవాలి'

ధారూరు : రుబెల్లా వ్యాక్సిన్ పాఠశాలల్లోని విద్యార్థులు తప్పనిసరిగా వేయించుకోవాలని ధారూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాధురి తెలిపారు. ధారూరు మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆమె ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి రుబెల్లా వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారు. రుబెల్లా వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ఉంటాయని ఆమె చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు వీటిని ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి రుబెల్లా వ్యాక్సిన్‌ను ఇవ్వవచ్చని ఆమె చెప్పారు. తల్లి గర్భంలో ఉన్న శిశువుకు రుబెల్లా వ్యాధి సోకితే మరణం లేదా అంగవైకల్యం సంభవించే అవకాశం ఉందని ఆమె చెప్పారు. ఈ వ్యాక్సిన్‌ను భోజనం చేసిన తరువాతనే ఇస్తామని, విద్యార్థులు ఇంజక్షన్ ఇచ్చే రోజు తప్పనిసరిగా భోజనం చేసి రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి


చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

అనంతగిరి : వర్షాకాలంలో చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వికారాబాద్ ఏరియా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణులు శ్రీనివాస్ సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలోనే చిన్నారులు అనేక అనారోగ్యాలకు గురవుతారని అన్నారు. ప్రస్తుతం డయేరియా, నిమోనియా, వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వీలైనంత వరకు కాచి వడబోసిన నీటిని చిన్నారులకు ఇవ్వాలన్నారు. పిల్లలకు చలి తగలకుండా వెచ్చగా ఉంచాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దుమ్ము, ధూళి చేరకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలన్నారు.

'పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి'

మోమిన్‌పేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారి రజిని కోరారు. బుధవారం మండల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఆవరణలో హరితహారం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మొక్కలు నాటి నీళ్లు పోసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హరితహారం ఎంతో ప్రాధాన్యత కలదన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారెడ్డి, ఈవోఆర్డీ లక్ష్మి, బూర్గుపల్లి గ్రామ సర్పంచ్ పుణ్యమ్మ, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం ఆనందం పాల్గొన్నారు.

నోరు తెరిచిన బోరుబావులు చూపిస్తే నగదు బహుమతులు

తహసీల్దార్ షహేదాబేగం


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

మోమిన్‌పేట : నోరు తెరిచిన బోరుబావులు చూపిస్తే నగదు బహుమతులు ఇస్తామని తహసీల్దార్ షహేదాబేగం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో యువజన సంఘాలకు, నాయకులకు జేకేఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోరు తెరిచిన బోరుబావులను గుర్తించేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువజన సంఘాలు, నాయకులు గ్రామాల్లో నోరుతెరిచిన బోరుబావులను గుర్తించాలన్నారు. ఎక్కువగా గుర్తించి సమాచారం అందించినవారికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు. గతంలో చేవెళ్లలో జరిగిన సంఘటన దృష్ట్యా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆమె చెప్పారు. నోరుతెరిచిన బోరుబావులను గుర్తించినవారికి ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7,500, తృతీయ బహుమతి రూ.5 వేల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తించిన యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారెడ్డి, జేకేఎంఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు రాములు, ఈశ్వర్, ఎంవీఎఫ్ ఫౌండేషన్ సభ్యులు యాదయ్య, యువజన సంఘాల నాయకులు కృష్ణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలి

జాయింట్ కలెక్టర్ సురేశ్‌పొద్దార్


రికార్డులు పరిశీలిస్తున్న జేసీ సురేశ్ పొద్దార్, ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట : రెవెన్యూ సమస్యలు గ్రామాల్లోనే పరిష్కరించుకోవచ్చని జాయింట్ కలెక్టర్ సురేశ్‌పొద్దార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చించల్‌పేట గ్రామంలో రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టాదారు చనిపోయిన, విరాసత్, ప్రభుత్వ భూమి పరిశీలన, తప్పులను సరిదిద్దుకోవడం జరుగుతుందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ, రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం పలు సభలు ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా సరిదిద్దుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదయ్య, వీఆర్వోలు విజయ్‌భాస్కర్, పద్మారావు, చాంద్‌పాషా, అశోక్, మహ్మద్, రాజు, రాములు, గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మర్పల్లి : రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకుని భూసమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బూచన్‌పల్లి, కొంషెడ్‌పల్లి, కొత్లాపూర్ గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, గ్రామాల్లో రైతులకు ఆన్‌లైన్ పహాణీలు, మోటివేషన్, విరాసత్‌లు సకాలంలో అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామసభలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.


సభలో ప్రసంగిస్తున్న ఐసీడీఎస్ పీవో కాంతారావు

తల్లి పాలు శ్రేష్ఠమైనవి

ఐసీడీఎస్ పీవో కాంతారావు

మోమిన్‌పేట : తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని ఐసీడీఎస్ పీవో కాంతారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవన్నారు. తల్లి పాలల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఆరు నెలల వరకు తల్లిపాలను పట్టించాలన్నారు. తల్లిపాలల్లో రోగ నిరోధక శక్తి ఉంటుందని వాటి ద్వారా రోగాలు కూడా రావని ఆయన తెలిపారు. పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగడానికి తల్లిపాలు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జ్యోతి, చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జగదాంబ, జగనమ్మ, సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

6న టీయూటీఎఫ్ ఆవిర్భావ సమావేశం

వికారాబాద్ అర్బన్ : ఈనెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు ఖైరతాబాద్ జడ్పీ మీటింగ్‌హాల్‌లో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీయూటీఎఫ్ 7వ ఆవిర్భావ దినోత్సవ విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్లు టీయూటీఎఫ్ జిల్లా శాఖ తెలిపింది.

నిధులు కేటాయించాలని కేటీఆర్‌కు వినతి

● సానుకూలంగా స్పందించిన మంత్రి

● త్వరలో వికారాబాద్‌కు వస్తానన్న కేటీఆర్



కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజీవరావు, టీఆర్ఎస్ కౌన్సిలర్లు

వికారాబాద్: వికారాబాద్ పట్టణాభివృద్ధికి రూ.30 కోట్లు అందించి ఆదుకోవాలని రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే సంజీవరావు, టీఆర్ఎస్ కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే బి.సంజీవరావు ఆధ్వర్యంలో టీఆర్ఎస్ కౌన్సిలర్లు హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసారు. జిల్లా కేంద్ర మైన వికారాబాద్ మునిసిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని వారు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వారి విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి త్వరలో నిధులు అందేలా చూస్తానని, ఈనెల 15 తరువాత ఏదైనా అభివృద్ధి కార్యక్రమానికి వచ్చి వికారాబాద్ పట్టణంలోనే నిధుల విడుదల విషయం ప్రకటన చేస్తానని కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు. ఇతర మునిసిపాలిటీలకు కేటాయించిన విధంగానే వికారాబాద్ మునిసిపాలిటీకి రూ.50 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే సంజీవరావు విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యే బి.సంజీవరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి, శుభప్రద్‌పటేల్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ సురేష్, కౌన్సిలర్లు రాజమల్లయ్య, విజయేందర్‌గౌడ్, శేష గిరి, నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

జిల్లా ఆస్పత్రికి రోగుల తాకిడి

● రోజు 1500 మంది ఔట్ పేషంట్లు

● జూన్‌లో 440 ప్రసూతిలు ● అధునాతన పరికరాలు



ఆస్పత్రిలో వైద్యం కోసం క్యూలో రోగులు

తాండూరు: తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఇటీవల కాలంలో రోగుల తాకిడి పెరిగింది. ఆస్పత్రిలో మెరుగైన వైద్యం, ప్రసవాలు అమ్మఒడి కార్యక్రమం నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చేవారి సంఖ్య పెరిగింది. 6నెలల క్రితం ప్రతిరోజు 800 నుంచి 1000 మంది ఔట్ పేషంట్లు వస్తుండగా, ప్రస్తుతం 1200 నుంచి 1500 మంది వరకు వస్తున్నారు. ఇన్‌పేషంట్లు ప్రతిరోజు 300 వరకు ఉన్నారు. అధికంగా ఆస్పత్రికి వచ్చే రోగులు జ్వరం, డయేరియా, ఆస్తమా, డయాబెటిక్, పక్షవాతం, హైడ్రోసెల్, బీపీ రోగులు ఉన్నారు. ఆస్పత్రిలో హైడ్రోసెల్ అపెండెక్స్, ట్యూబెక్టమీ సెక్షన్, ఎముకలు, కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. అందుబాటులో అధునాత ఎక్విప్‌మెంట్స్ మందులు, వైద్యులు ఉండటం వల్ల ప్రభుత్వ ఆస్పత్రిపై రోగులకు నమ్మకం పెరిగింది. డెలివరీల సంఖ్య కూడా గతం కంటే ప్రస్తుతం పెరిగింది. గతంలో ప్రసూతి కోసం 300 నుంచి 350 మంది గర్భిణులు వచ్చేవారు. అయితే అమ్మఒడి తర్వాత ఒక్క జూలై మాసంలోనే తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో 440, వికారాబాద్ ఏరియా ఆస్పత్రిలో 126 డెలివరీలు జరిగాయి. తాండూరు ఆస్పత్రిలో ప్రతినెలా 150 మంది పేషంట్లకు వివిధ రకాల సర్జరీలు జరుగుతున్నాయి. తాండూరు ఆస్పత్రికి త్వరలో బ్లడ్ బ్యాంకు ఐసీయూ, డయాలసిస్ సెంటర్, క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం రాబోతున్నాయి. ప్రస్తుతం ఆస్పత్రిలో ట్రామా కేర్ సెంటర్ పనులు పూర్తయ్యాయి. రోడ్డు ప్రమాదాల పేరుతో ట్రామా కేర్ సెంటర్‌లోనే చికిత్స పొందే అవకాశాలున్నాయి. తాండూరు-హైదరాబాద్ రోడ్డు మార్గంలో 150 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ప్రస్తుతం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో సిటి స్కాన్, ఈసీజీ, డిజిటల్ ఎక్సరే, ల్యాబ్, ఎయిడ్స్ నియంత్రణా కేంద్రం, ఏఆర్టీ సెంటర్, కంటి వైద్య పరీక్షలకు మైక్రోస్కోప్ ద్వారా పరీక్షలు జరిపి కంటి శస్త్ర చికిత్సలతోపాటు లెన్స్‌ను కూడా ఉచితంగా అమర్చే విధానం ఉంది.

గిరిపుత్రికల ఆగచాట్లు..

వికారాబాద్ అర్బన్: ఇంటి వద్ద ఉండి చదువుకునే స్థోమత లేక వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న గిరి పుత్రికలకు కనీస సౌకర్యాలు కూడా ఉండడం లేదు. వసతి గృహంలో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆడ పిల్లలు స్నానం చేసేందుకు స్నానపుగదులు లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వసతి గృహం వరండాలో తోటి విద్యార్థులు కాపలాగా ఉంటే మిగతా వారు స్నానం చేయాల్సినంతగా వారి ఇబ్బందులు ఉన్నాయి. అనంతగిరికి వెళ్లే దారిలో ఉన్న గిరిజన కళాశాల మహిళా వసతి గృహంలో సుమారు 90 మంది విద్యార్థినులు ఉంటూ వివిధ కళాశాలల్లో చదువుకుంటున్నారు. అద్దె భవనం కావడంతో విద్యార్థులకు అవసరమైన మేరకు వసతులు లేవు. విద్యార్థినులు స్నానాలు చేయాలంటే హాస్టల్‌లో ఉన్న వరండానే దిక్కుగా మారింది. దీంతో కొంతమంది విద్యార్థులు అటూ ఇటూ ఎవరూ చూడకుండా అడ్డుగా నిలబడితే అప్పుడు వారు స్నానాలు చేస్తున్నారు. ఈ విషయం వార్డెన్‌కు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా సౌకర్యం గురించి అడిగితే, నాకే డబ్బులు రావడం లేదు. ఇష్టం ఉంటే ఉండండి, లేకపోతే వెళ్లండి అని స్పష్టం చేస్తున్నట్లు విద్యార్థినులు వాపోతున్నారు. అక్కడున్న మరుగుదొడ్లలో రెండు మరుగుదొడ్లను మాత్రమే 90 మంది విద్యార్థులు ఉపయోగిస్తున్నారు. ఫలితంగా తాము అంటు రోగాల బారిన పడుతున్నామని విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహం గదులకు ఉన్న కిటికీలు పూర్తిగా విరిగిపోయాయని, ఫ్యాన్లు కూడా తిరగడం లేదని, పై నుంచి పెచ్చులు ఊడి రాత్రి తమ పైన పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీయాల్సి వస్తుందంటున్నారు. ఇటీవల ఇక్కడ దొంగలు పడ్డ సందర్భాలు కూడా ఉన్నాయని, అయినప్పటికీ వసతి గృహంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని వారు ఆరోపించారు. ఏ సమయంలో ఏమి జరుగుతుందో తెలియక... అలా అని ఇంటికి తిరిగి వెళ్లలేక బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నామని విద్యార్థినులు తమ దీనావస్థను వ్యక్తం చేశారు.



వసతి గృహంలో ఓ గదిలో పేర్చిన కట్టెలు



వసతి గృహంలో ఇరుకు గది

స్థానికంగా ఉండని వార్డెన్..

స్థానికంగా ఉండాల్సిన వార్డెన్ అసలు ఇక్కడ ఉండడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఏదో చుట్టపు చూపుగా వచ్చామా.. వెళ్లామా.. అన్నట్లుగా వార్డెన్ వ్యవహార శైలి ఉంటుందన్నారు. ఆడ పిల్లలైన తమకు రాత్రి వేళల్లో ఏదైన జ్వరం కాని, కడుపు నొప్పి కాని వచ్చినప్పుడు ఎవరికి చెప్పాలో ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక అవస్థలు పడ్డ సందర్భాలు చాలా ఉన్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించి, కొత్త భవనంతో పాటు వార్డెన్ స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కట్టెల పొయ్యిపై వంటలు..

వసతి గృహంలో 90 మంది విద్యార్థినిలకు పెట్టే సాంబారు, అన్నం కూడా కట్టెల పొయ్యి మీదనే పెట్టడంతో అన్నం తినలేక పోతున్నారు. కట్టెల పొయ్యి మీద వంటలు చేయడంతో వసతి గృహంలోని గదులన్ని నల్లగా తయారవుతున్నాయని విద్యార్థినీలు పేర్కొంటున్నారు. చదువుకునే సమయంలో కట్టెల పొయ్యి మీద వండడంతో పొగ వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థినీలు తెలిపారు.

నీళ్ల చారే దిక్కు..



వసతి గృహంలో వారానికి ఒకసారి గుడ్డు, మరో వారం చికెన్ తప్ప ప్రతి రోజు నీళ్ల చారే పెడుతున్నారు. కట్టెల పొయ్యి మీద వంటలు వండడంతో మొత్తం పొగ వాసనే వస్తుంది. ఎవరికి చెప్పిన ప్రయోజనం లేకుండా పోతుంది. అన్నం తిన్న తరువాత నీళ్లు తాగలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి వసతి గృహాన్ని కొత్త భవనంలోకి మార్చి మా కష్టాలు తీర్చాలి.

- సుగుణ , డిగ్రీ ద్వితీయ సంవత్సరం

90 మందికి రెండు మరుగుదొడ్లు..



వసతి గృహంలో మొత్తం 90 మంది ఉంటాం. పేరుకు ఎనిమిది మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అందులో రెండేళ్లగా రెండు మరుగుదొడ్లు మాత్రమే పనిచేస్తున్నాయి. ఉదయం ఎవరూ ముందుగా లేస్తే వాళ్లు కళాశాలకు ముందుగా వెళ్తారు. లేకుంటే అంతే ఆలస్యం తప్పదు. స్నానాలు చేయాలంటే కూడా ఒకరికి ఒకరూ సహకరిస్తే అడ్డు ఉండి వరండాలోనే స్నానం చేసుకోవాల్సి వస్తుంది.

- అనిత, డిగ్రీ ద్వితీయ సంవత్సరం

ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు..



నేను రెండు సంవత్సరాలుగా ఇక్కడ ఉంటున్న పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కేంద్రమైంది. ఇక్కడికి కలెక్టర్ వచ్చారు. ఈ వసతి గృహం మాత్రం మారలేదు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి మా వసతి గృహాన్ని కొత్త భవనంలోకి మార్చి మౌలిక వసతులు కల్పించాలి. లేని పక్షంలో ప్రజావాణిని ముట్టడించి తీరుతాం.

- కోమలి, ఇంటర్మీడియట్ విద్యార్థిని

‘హరితహారం’ ఉద్యమంలా చేపట్టాలి

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

హరితహారంలో వెనకబడి ఉన్న వికారాబాద్ జిల్లాను ముందుంచేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వికారాబాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ దివ్య దేవరాజన్, సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై అంశాల వారీగా సమీక్ష చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హరితహారం కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వెనకబడిపోవడం విచారకరమన్నారు. హరితహారం కార్యక్రమానికి కొందరు జిల్లా అధికారులు దూరంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని హరితహారం కార్యక్రమాన్ని జిల్లాలో ఉద్యమంలా చేపట్టాలని ఆయన ఆదేశించారు. మొక్కలు నాటే అంశంలో అలసత్వం వీడనాడాలని, ఈ విషయంలో స్పందించకపోతే ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటిని అందించే మిషన్ భగీరథ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యాన పంటల సాగు ప్రోత్సహించేందుకు గ్రామాల్లో రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేయాలని ఆయన ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం, వెనకబడిన తరగతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం ఆలస్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. అన్ని మండల కేంద్రాలకు డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, పాడైన రోడ్ల మరమ్మతు పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. రూ.52.25 కోట్లతో ప్రతిపాదించిన వికారాబాద్- తాండూరు డబుల్ రోడ్డు, రూ.78 కోట్లతో చేపట్టిన తాండూరు బైపాస్ రోడ్డు పనులతో పాటు తాండూరు ఆర్‌వోబీ, సీసీ రోడ్ల విస్తరణ పనులపై ఆయన ఆరా తీశారు. వికారాబాద్ నస్కల్ పరిగి ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులకు రూ.8 కోట్లు, పరిగి- నంచర్ల రోడ్డు విస్తరణకు రూ.30 కోట్లు, మన్నేగూడ- వికారాబాద్- సదాశివపేట బైపాస్ రోడ్డు పనులకు రూ.30 కోట్లు కేటాయించడం జరిగిందన్న ఆయన ఈ పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయనేది ఆయన ఆర్‌అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాండూరు- మహబూబ్‌నగర్ రోడ్డు, కాగ్నా వంతెన నిర్మాణం పనులతో పాటు వికారాబాద్, తాండూరు, పరిగి, నంచర్ల బ్రిడ్జిల నిర్మాణంపై కూడా ఆయన ఆరా తీశారు. జిల్లాకు మంజూరైన ఆరు మైనారిటీ వసతి గృహాల్లో వికారాబాద్, తాండూరుల్లో రెండు, కొడంగల్, పరిగిల్లో ఒక్కో వసతి గృహం నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు చేయాలని ఆదేశించారు. ఎంఎస్‌డీపీ కింద తాండూరులో రూ.9 కోట్లతో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణం పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాకు మంజూరైన నాలుగు కొత్త సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలు కేటాయించాలని ఆదేశించారు. అదేవిధంగా మొయినాబాద్ మండలంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలను వికారాబాద్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొడంగల్‌లో గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థల సేకరణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పరిగి, తాండూరు, కొడంగల్‌ల్లో ఏర్పాటు చేసిన గిరిజన గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలపై ఆరా తీశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్‌అండ్‌ఎస్ ఈఈ ఆంజనేయులు, ఆర్‌అండ్‌బీ అధికారి ప్రతాప్, పీఆర్ ఈఈ మనోహర్‌రావు, ప్రభాకర్, శారదావెంకటేష్, ఎస్టీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్వరలో సంచార పశువైద్య వాహనాలు

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : త్వరలో సంచార పశువైద్య వాహనాలు అందుబాటులోకి రానున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం సచివాలయం నుంచి గొర్రెల అభివృద్ధి పథకం, చేపల విత్తనాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గొర్రెల కొనుగోలు విషయంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. త్వరలో పశువైద్యశాల వాహనాలు అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. జీవాల మేతకై స్టైల్లో గడ్డి 30 శాతం మాత్రమే వేశారని, వంద శాతం గడ్డి పెంచాలని ఆదేశించారు. చేప విత్తనాల కార్యాక్రమాల్లో రెవెన్యూ సిబ్బందిని బాగస్వాములుగా చేయాలని సూచించారు. జిల్లాలో రిజర్వాయర్లను, చేప విత్తనాలను పంపిణీ కేంద్రాలను గుర్తించాలని చెప్పారు. జిల్లాలో చేపల మార్కెట్లకై స్థలాలను గుర్తించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు మాట్లాడుతూ, గొర్రెల కొనుగోలుకై మూడు కొత్త జిల్లాలను కేటాయించటం వల్ల వాటిని సేకరించడంలో కొంత వరకు ఇబ్బందులు తొలగి, ఇప్పటి వరకు 623 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 8 టీములు గొర్రెల సేకరణలో పాల్గొంటున్నందున రోజుకు 60 నుంచి 70 యూనిట్ల కొనుగోలు చేయగలమనే ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో వేయి చెరువుల వరకు ఉన్నట్లు వీటన్నిటిలో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువని చెప్పారు. త్వరలో గంగపత్రుల సంఘ సభ్యులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మత్స్యశాఖ ఏడీ రాజారాం, పశుసంవర్ధక శాఖ జేడి నర్సింహ్మారావు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

● తాత్కాలిక మరమత్తులు చేస్తే వినియోగంలోకి

● అధికారులు చొరవ తీసుకోవాలంటున్న స్థానికులు



దయనీయ స్థితిలో సింగిల్ విండో భవనం

ఆమనగల్లు : ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం లక్షల రుపాయలు వెచ్చించి నిర్మించిన అనేక ప్రభుత్వ భవనాలు వినియోగంలో లేక నిరూపయోగంగా మారాయి. వాటిని వినియోగంలోకి తేవడంలో ఎవరు చొరవ చూపడం లేదు. అనేక విద్యా సంస్థలు , కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతుంటే ఉన్న భవనాలను వినియోగించని అధికారుల తీరు విమర్శలకు తావిస్తుంది. ఏళ్ల కాలంగా భవనాలు నిర్వాహణ కొరవడి కొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. మరికొన్నింటిని తాత్కాలిక మరమత్తులు చేస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు కూడ పట్టించుకోకపోవడం విచారకరం. ఆమనగల్లు పట్టణంలో అనేక విలువైన భవనాలు వినియోగంలో లేక కళతప్పాయి. ఆమనగల్లు పట్టణంలోని సాయినగర్ కాలనీలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్ నిరూపయోగంగా పడి బిక్షగాళ్లకు, మూగజీవాలకు అవాసంగా మారింది. దాన్ని కొద్ది మరమత్తులు చేసి ఖాళీ స్థలంలో మరో భవనం నిర్మిస్తే ఎదేని కార్యాలయానికి, పాఠశాలకు వినియోగించడానికి వీలుంది. ఈ కమ్యూనిటి హాల్‌కు లక్షల విలువైన స్థలం ఉంది. దాన్ని అలాగే వదిలేస్తే స్థలం అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉంది. అదేవిదంగా విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఇరిగేషన్ శాఖ భవనం వినియోగించకుండా వదిలేశారు. దీంతో భవనం తలుపులు, కిటికీలు అపహరణకుగురయ్యాయి. ఆ తర్వాత గత ఎనిమిదేళ్ల క్రితం మరో రెండు లక్షల లు వెచ్చించి ప్రహారిగోడ,గేటు నిర్మించి సైతం మళ్లీ వినియోగించకుండా వదిలైశారు. పట్టణంలో ఇరిగేషన్ శాఖకు ఎక్కడ కార్యాలయం కూడ లేదు. దీన్ని మరమత్తులు చేసి వినియోగంలో తేవాలని స్థానికులు కోరుతున్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాత పశువుల ఆసుపత్రి , పలు గోదాంలు కూడ వినియోగించక శిథిల స్థితికి చేరుకున్నాయి. పశువుల ఆసుపత్రికి సొంతభవనం నిర్మించి పాత భవనాన్ని వినియోగించకుండ వదిలేశారు. స్థానిక అంగడి బజార్‌లో మాంసం మార్కెట్ షెడ్డుకూడ వృథాగా ఉన్నాయి. గుర్రం గుట్ట వద్ద ప్రాథమిక పాఠశాల భవనం , సింగిల్‌విండో భవనం కూడ వినియోగించడ లేదు. తహాసీల్దార్ కార్యాలయం సమీపంలో షాదీఖాన కూడ అసంపూర్తి పనులతో వృథాగా మారింది. ఇప్పటికైన ఆయా భవనాలను తాత్కాలిక మరమత్తులు చేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

గాడినపడిన మిషన్ కాకతీయ

మూడో విడత పనులకు టెండర్లు పూర్తి

ఉమ్మడిజిల్లాలో 218 చెరువులకు టెండర్లు పూర్తి

9524 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)చెరువుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ కాకతీయ పనులకు కొన్ని ఆటంకాలు తొలిగిపోయాయి. మూడో దశ పనులకు సంబంధించి టెండర్లు, అగ్రిమెంట్ల పక్రియ దాదాపు పూర్తయింది. బృహత్తర పథకం కింద చెరువులన్నింటినీ అయిదేళ్లలో పునరుద్ధించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి ఏటా 20శాతం చెరువులను పునరుద్ధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అయిదేళ్లలో ఉమ్మడి జిల్లాలోనిచెరువులన్నింటిలో పూడిక తీసి, మరమ్మత్తులు చేసి పునరుద్ధించేందుకు అయిదేళ్ల ప్రణాళికలను అధికారులు విడుదల చేశారు. అయితే మిషన్ కాకతీయ కింద ఉమ్మడి జిల్లాలో మూడో విడత చేపట్టిన మిషన్ కాకతీయ పనులు జూలై మొదటి వారం వరకు పెద్దగా కదలిక లేని విషయం తెలిసిందే. ఈ ఏడాది చేపట్టిన పనులు వచ్చే ఏడాదికి కూడా పూర్తిఅవుతాయా? లేదా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. వర్షకాలం ఆరంభం కావడంతో పనులు కూడా కొనసాగే పరిస్థితి కనిపించలేదు. పాత పనులకు సంబంధించి నిధుల మంజూరు చేస్తున్నప్పటికీ బిల్లులు చెల్లించే పక్రియలోఆలస్యం జరగడంతో పనులు తరుచూ నిలిచిపోతున్నాయి. దీంతో అనేక చోట్ల పూడికతీత పనులు ఏడాదిన్నరకుపైగా కొన సాగుతున్నాయి. మిషన్ కాకతీయకు సంబంధించి బిల్లులు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఈ కారణంగానే మూడో విడత టెండర్లు పక్రియ సకాలంలో ప్రారంభం కాలేదు. పాత బిల్లులు భారీగా పెండింగ్ పడడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త పనులు చేపడతామని మెండికేశారు. దీంతో పనులు మూడు, నాలుగు నెలలు ఆలస్యంగా మొదలయ్యాయి. ప్రభుత్వం ఇటీవల దశలవారీగా బిల్లులు క్లియర్ చేయడంతో కాంట్రాక్టర్లు కొత్త పనులు చేపట్టారు. ఈ ప్రాభవం మూడో విడత పనులపై పడింది. కొన్ని ప్రాంతాల్లో టెండర్లు పక్రియ జూలై మొదటి వారం వరకు ప్రారంభం కాలేదు.అయితే గడిచిన 20 రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. మూడో విడత ప్రభుత్వం మంజూరు చేసిన చెరువుల్లో 90శాతానికి పైగా చెరువులకు టెండర్లు పక్రియ పూర్తికావడమే కాక అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 250 చెరువులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించగా ఇందులో 218 చెరువులకు సాంకేతిక అనుమతులు మంజూరయ్యాయి. వీటి కోసం రూ.27.23 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 218 చెరువులకు టెండర్లు పూర్తిచేయగా 196 చెరువులకు సంబంధించి అగ్రిమెంట్లు పూర్తయ్యాయి. ఇందులో రంగారెడ్డిజిల్లాలో 224 చెరువుల మరమ్మత్తులు చేయాలని నిర్ణయించగా వీటిలో 201 చెరువులకు సాంకేతిక అనుమతులు లభించాయి. ఈ చెరువుల మరమ్మత్తులకు 25.16 కోట్లు మంజూరు చేశారు. సాంకేతిక అనుమతులు లభించిన 201 చెరువులకు టెండర్లు పూర్తి చేశారు. డివిజన్ స్థాయిలో 194 చెరువులకు, సర్కిల్ స్థాయిలో ఏడు చెరువులకు కలిపి 201 చెరువులకు టెండర్లు పూర్తి అయ్యాయి.. వీటిలో 181 చెరువుల పనులు చేపట్టేందుకు అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి. అలాగే మేడ్చల్ జిల్లాలో 26 చెరువులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించగా ఇందులో 17 చెరువులకు సాంకేతిక అనుమతులు వచ్చాయి. వీటి కోసం రూ. 2.07 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. సాంకేతిక అనుమతులు లభించిన 17 చెరువులకు టెండర్లు పూర్తికాగా . వీటిలో 15 చెరువులకు అగ్రిమెంట్లు పూర్తయ్యాయి. నాణ్యత లేకుండా అనేక చోట్ల పనులు కొనసాగాయి. తూతు మంత్రంగా పనులు చేపట్టి మమ అనిపించారు. రెండో దశ చేపట్టిన పనులు అంటే 2015-16 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు నత్తనడకనే సాగుతున్నాయి. రెండో విడత ఉమ్మడి జిల్లాలో 718 పనులు చేపట్టగా ఇందులో ఇప్పటి వరకు 267 పనులు మాత్రమే పూర్తయ్యాయి.

7510 ఎకరాల ఆయకట్టుకి ప్రయోజనం

జిల్లాలో మూడో విడత మిషన్ కాకతీయ పనులు చేపట్టిన 218 చెరువుల మరమ్మత్తులు పూర్తయితే 7510 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. ఇందులో ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 3089 ఎకరాలు, శంషాబాద్ డివిజన్‌లో 1572 ఎకరాలు, చేవెళ్ల డివిజన్‌లో 563 ఎకరాలు, షాద్‌నగర్ డివిజన్‌లో 817 ఎకరాలు భూములకు సాగునీరు అందనుంది. అలాగే మేడ్చల్ జిల్లాలో మూడో విడత చేపడుతున్న మిషన్ కాకతీయ పనుల వల్ల 2014 ఎకరాలకు సాగునీరు అందనుంది.

సమ్మెకు సన్నద్ధం

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్

త్వరలో ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ సమ్మె నోటీసు

సమ్మె చేపడితే.. కొన్ని మోడల్ స్కూళ్లు మూత



మోడల్ స్కూల్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : తెలంగాణ మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, హవర్లీ బేస్ టీచర్లు ఇక సమ్మెబాట పట్టనున్నారు. ఇందుకు సంబంధించి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత కొన్నాళ్లగా వారి సమస్యల సాధనకై ఉద్యమిస్తున్నారు. తెలంగాణ సర్కార్ వారి సమస్యలను పట్టించుకోకపోవటంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టేందుకు నిర్ణయించారు. వారం రోజుల్లో సమ్మెనోటీసు అందించేందుకు ముందుకు సాగుతున్నారు. ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లు సమ్మెకు దిగితే... జిల్లాలో చాల వరకు మోడల్ స్కూళ్లు మూత పడేందుకు అవకాశముంది. రాష్ట్ర వ్యాప్తంగా 192 తెలంగాణ మోడల్ స్కూళ్లు ఉండగా రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, శంషాబాద్, కందుకూరు, మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి, షాబాద్, మహేశ్వరంలో మోడల్ స్కూళ్లున్నాయి. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కొనసాగుతున్నాయి. ఒక్కో మోడల్ స్కూల్లో సుమారు 10-15 మంది వరకు ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. శంకర్‌పల్లి, షాబాద్, మహేశ్వరం సూళ్ల ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్ల ద్వారా కొనసాగుతోన్నాయి. వీరికి గంటకు రూ.75 చెల్లిస్తున్నారు. గత నాలుగేళ్లగా నెలకు 7500 చొప్పున జీతం పొందుతున్నారు. పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వటం లేదని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9-30 గంటల నుంచి సాయంత్రం 4-45 గంటల వరకు లీజర్ పీరియడ్ లేకుండా ఎనమిది పీరియడ్ల బోధన సాగిస్తున్నట్లు పేర్కొంటున్నారు. అలాగే అదనంగా ఉదయం 8-30 గంటల నుంచి 9-30 గంటల వరకు అదనపు తరగతులు, సాయంత్రం 4-45 నుంచి 6-00 గంటల వరకు ప్రత్యేక క్లాస్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6-8 తరగతులకు టీజీటీ, 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు పీజీటీలుగా విద్యాబోధన సాగిస్తున్నారు. రెగ్యులర్ టీచర్‌తో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం అంగన్‌వాడి టీచర్లకు రూ. 10500 వేతనం ఇస్తున్నారని, గురుకుల రెసిడెన్షియల్ సొసైటీలో టీచర్లకు రూ.18-21 వేలు ఇస్తున్నారని తెలిపారు. తమకు మాత్రం వేతనం చాల తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. జీవో నెంబర్ 14 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సీఎల్ 22 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మూడు రోజులుగా పెన్‌డౌన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, డీఈవో సత్యనారాయణకు వినతి పత్రాలు సమర్పించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలను వారంలోగా పరిష్కరించకుంటే సమ్మెకు దిగాల్సి ఉంటుందని తెలంగాణ మోడల్ స్కూల్ రాష్ట్ర నాయకులు హెచ్చరించారు.

సమ్మె తప్పదు..



సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు. గత 15 రోజులుగా ఉద్యమిస్తున్నా.. ప్రభుత్వ నుంచి ఎలాంటి స్పందన లేదు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా అధికారుల్లో చలనం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలే. ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్ల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదు.

ఆంజనేయులు,
ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

సమాన వేతనం ఇవ్వాలి..



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. లీజర్ పీరియడ్ లేకుండా పనిచేస్తున్నారు. మా జీతాలు అంగన్‌వాడీల కంటే అధ్వానంగా ఉన్నాం

శ్రీనివాస్‌గౌడ్, మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకుడు

వేతనాలు పెంచాలి..



మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, హవర్లీబేస్ టీచర్లకు వేతనాలు పెంచాలి. ప్రస్తుతం ఇస్తున్న జీతం దేనికి సరిపోవటం లేదు. ఇచ్చే రూ. 7500 జీతంలో నెలసరి రవాణాచార్జీలకే రెండు వేలు పోతున్నాయి. ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలి.

స్వప్న, మోడల్ స్కూల్ టీచర్

'ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలి'

బషీరాబాద్: ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ కొనసాగించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో సభ్య త్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యాధికారి నర్సింగ్‌రావు, జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండలాధ్యక్షుడు రవికాంత్, కార్యదర్శి నర్సింహారెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్, మహేష్, భిక్షపతి, మోసిన్, యాదగిరి, మౌలానా, సాజిదా, గాయత్రి, రాములు, చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రూ.600 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

● రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.600కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన మండల సాధారణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల్లో జవాబుదారితనం కోసం మండలాల్లో జరిగే సాధారణ సమావేశానికి హాజరవుతున్నానని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గర్భిణుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని, ఆ పథకాలు ప్రజలకు అందేవిధంగా పని చేయాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కిట్ సమాచారం తమ దగ్గర లేనప్పుడు సాధారణ సమావేశానికి ఎందుకొచ్చారంటూ జినుగుర్తి వైద్యాధికారి వివేకానందను ప్రశ్నించారు. గ్రామాల్లో గొర్రెల, మేకల సంఘాల వారికి గొర్రెలను పంపిణీ చేయాలని పశువైద్యాధికారి హేమలతను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యనందించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో వెంకటయ్యను ఆదేశించారు. కరన్‌కోట్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలు కొన్నింటిని విలీనం చేశామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి తెలిపారు. ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సీడీపీవో వెంకటలక్ష్మిని ఆదేశించారు. విద్యుత్ సమస్యలను దగ్గరుండి పరిష్కరించాలని ఏఈ మహిపాల్‌ను ఆదేశించారు. మిషన్‌కాకతీయ కింద మూడో విడతలుగా మంజూరైన పనుల్లో నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏఈ కిషన్‌కుమార్‌ను ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ కింద మంజూరైన నిధులతో రోడ్డు పనులు వేగవంతం ఏయాలని కోరారు. కరన్‌కోట్‌లో నిలిచిపోయిన అంగన్‌వాడీ నిర్మాణం పనులు తిరిగి ప్రారంభించి పూర్తి చేయాలని డీఈ గోపినాథ్‌ను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని డీఎం కృష్ణమూర్తిని మంత్రి ఆదేశించారు. ఉపాధి హామీ పనులు, ఇందిర కాంతి పథంలో సంఘాల పొదుపు వంటి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగాలని ఏపీఎం సాయన్న, ఏపీడీ శారదలను ఆదేశించారు. గ్రామాల్లో ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తేవాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శేఖర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, ఎంపీటీసీలు రాజ్‌కుమార్, రఘునాథ్‌రెడ్డి, నాగప్ప, అలవేలుమంగమ్మ, మాణె ప్ప, నాగలక్ష్మి సర్పంచ్‌లు సౌభాగ్యకేశవరెడ్డి, బీడే మల్లమ్మ, విజయలక్ష్మి, వెంకటప్ప, నరేందర్‌రెడ్డి, శివకుమార్, సాయప్ప, నర్సింహులు, గోపాల్, శేఖర్, ఎంపీడీవో జగన్మోహన్‌రావు, ఏవో రజిత, ఏఈ మహిపాల్, డీఈ శ్రీనివాస్, గోపినాథ్ పాల్గొన్నారు.


మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి

మొక్కలను సంరక్షించాలి..

హరిత హారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మండల పరిషత్ భవనం ఎదుట వేప మొక్కను నాటారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విరివిగా మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని ఆయన సూచించారు. మొక్కలు పెరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించాలని చెప్పారు. ఇప్పుడే నాటే మొక్కలు భవిష్యత్తులో ప్రాణవాయువును అందిస్తాయని చెప్పారు. అనంతరం ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ, ఎంపీడీవో జగన్మోహన్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు వడ్డె శ్రీనివాస్, తహసీల్దార్ రాములు, ఎంఈవో వెంకటయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి..

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం సంతకాల సేకరణలో తల్లిపాల వారోత్సవాల గురించి ప్రజలను చైతన్య పరిచి సంతకాలు సేకరించారు. ఇందులో భాగంగా మంత్రి మహేందర్‌రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంతకం చేశారు. ఈ సంతకాల సేకరణను కేంద్ర శిశు మహిళ సంక్షేమ శాఖ వారికి అందజేయనున్నట్లు సీడీపీవో వెంకటలక్ష్మి తెలిపారు.

సమయానికి బస్సులు రావడం లేదని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

పెద్దేముల్: పాఠశాల సమయానికి బస్సులు రావడం లేదని విద్యార్థులు ధర్నాకు దిగారు. రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేశారు. దీంతో కందనెల్లి తండా సమీపంలోని తుర్మామిడి ఎక్స్‌రోడ్డులో సుమారు గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలోని ఆడ్కిచర్ల, పాషాపూర్, ఓంమ్లానాయక్‌తండా, తట్టెపల్లి, ఆత్కూర్ తదితర గ్రామాల నుంచి తాండూరులో విద్యాభ్యాసం చేసేందుకు వచ్చే కళాశాల, పాఠశాల విద్యార్థులకు సమయానికి బస్సులు రావడం లేదని విద్యార్థులు బుధవారం ఆందోళనకు దిగారు. ఒక్కోసారి సమయానికి బస్సు వచ్చినా అది విద్యార్థులకు సరిపోవడం లేదని పేర్కొన్నారు. బస్సు టాప్‌పైన ఎక్కి ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేశారు. ఆర్టీసీ డీఎం వచ్చి హామీ ఇచ్చేంత వరకు ధర్నా విరమించేది లేదని భీష్మించారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో డీఎం అక్కడికి చేరుకుని విద్యార్థులను సముదాయించారు. రోడ్డు పరిస్థితి బాగా లేకపోవడం వల్ల కాస్త ఆలస్యం అవుతుండవచ్చుని చెప్పారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామి ఇచ్చారు. దీంతో విద్యార్థులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ కన్వీనర్ దేవక్‌రెడ్డి, విష్ణు, నర్సింహా, హరీష్‌గౌడ్, శివ, నాగరాజు పాల్గొన్నారు.

బల్దియాకు ఇసుక కేటాయింపులు

తాండూరు: ఇసుక కేటాయింపు లేని కారణంగా పట్టణంలో ఏడాది కాలంగా రూ.2కోట్ల అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయం విధితమే. మంత్రి మహేందర్‌రెడ్డి, కలెక్టర్ దివ్య బల్దియా అధికారులతో సమీక్షించిన తర్వాత సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ దశల వారీగా నిబంధనల మేరకు ఇసుక కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొదటి దశ ఇప్పటికే డీడీ చెల్లించిన కాంట్రాక్టర్లకు ఇసుక కేటాయించడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం పనులకు ఇసుక కేటాయింపు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలకు ఆటంకం కలిగిస్తే చర్యలు


పట్టణంలోని తోపుడు బండ్ల వద్ద పరిశీలిస్తున్న పోలీసులు

కరన్‌కోట్: తోపుడు బండ్లు, డబ్బాలు, తాత్కాలిక దుకాణ సముదాయాలు రోడ్లకు ఇరువైపులా పెట్టి ట్రాఫిక్ నిబంధనలకు ఆటంకం కలిగిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాండూరు సీఐ వెంకటరామయ్య అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని బస్టాండ్, ఇందిరాచౌక్ తదితర ప్రాంతాల్లో సీఐ ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్‌రెడ్డి నేతృత్వంలో ఎస్ఐ-2 వెంకటేష్ సిబ్బందితో కలిసి తోపుడుబండ్లు, డబ్బాలను, తాత్కాలిక దుకాణ సముదాయాలను ఆయన పరిశీలించారు. తోపుడుబండ్లు, డబ్బాలను, తాత్కాలిక దుకాణ సముదాయాలను తొలగించాలని యజమానులకు సూచించారు. తొలగించకపోతే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది జైపాల్‌రెడ్డి, విఠల్ తదితరులున్నారు.

ఆశ.. నిరాశ..

● నామినేటెడ్ పదవికి మిగిలింది కేవలం 16 నెలలే మాత్రమే
● పదవుల రాక... ఆశ వదులుకోలేక డైలమాలో సీనియర్లు


కరణం పురుషోత్తంరావు


అబ్దుల్ రవూఫ్



కోట్రిక విజయలక్ష్మి


బైండ్ల విజయ్‌కుమార్

తాండూరు: నామినేటెడ్ పదవులపై గంపెడాశలు పెట్టుకున్న పార్టీ సీనియర్లు ఆశలు మెల్లమెల్లగా సన్నగిల్లుతున్నాయి. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి 3ఏళ్ల 3నెలలు పదవి కాలం ముగిసింది. 6మాసాలు దాటితే 2018 నుంచి సాధారణ ఎన్నికల వేడి వాతావరణమే ఉంటుంది. ఇప్పటికే నామినేటెడ్ పదవుల కోసం రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పలువురి పేర్లను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి పంపించారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావుకు రాష్ట్రస్థాయిలో ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి లేదా హాకా చైర్మన్ కోసం ప్రతిపాదించారు. పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్‌కు రాష్ట్ర మైన్స్ డైరెక్టర్ పదవికి మంత్రి రెకమండ్ చేస్తూ మంత్రి కేటీఆర్‌కు ఏడాది క్రితమే సిఫార్సు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి పార్టీ ఆదేశం మేరకు రాజీనామా చేసిన కోట్రిక విజయలక్ష్మికి డైరక్టర్ పదవి ఇప్పిస్తానని మంత్రి పట్టణంలో పలు సభల్లో ప్రకటించారు. వీరంతా మంత్రి మహేందర్‌రెడ్డిపైనే గంపెడాశలు పెట్టుకున్నప్పటికీ పదవులు రాక నిరాశ చెందుతున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ ఇన్‌చార్జీగా కొనసాగిన బైండ్ల విజయ్‌కుమార్ రాష్ట్ర పార్టీ నాయకత్వంలో మంచి సంబంధాలున్నప్పటికీ నామినేటెడ్ పదవి వరించడం లేదు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన పట్టణ టీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు అయ్యూబ్‌ఖాన్ జిల్లా స్థాయిలో, పట్టణ మాజీ అధ్యక్షుడు అగ్గనూరు జగదీశ్వర్ రాష్ట్రస్థాయిలో డైరక్టర్ పదవిని ఆశిస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూసిన విద్యావేత్త విజయదేవి కూడా రాష్ట్రస్థాయిలో డైరక్టర్ పదవిని ఆశిస్తున్నారు. ఏదేమైనా వారి ఆశలు ఫలిస్తాయో, ఆశలపై నిళ్లు చల్లుతారో అనేది పార్టీలో చర్చనీయమైంది.

టార్గెట్ 15

- స్వచ్ఛ మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దే బాధ్యత
- లక్ష్యం చేరువలో వికారాబాద్ మునిసిపాలిటీ
- 90శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి
- తాండూరు మునిసిపాలిటీలో 64 శాతం
- లక్ష్యం చేరుకోని కమిషనర్లపై చర్యలు
- మునిసిపల్ పరిధిలో బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా.. రేషన్‌కార్డు రద్దు



(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను స్వచ్ఛ మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ-ఓడీఎఫ్) పట్టణాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. మునిసిపాలిటీల పరిధిలో నివసించే ప్రజలందరి ఇళ్లల్లో మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరిగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫలితంగా ఎవరూ బహిర్భూమికి వెళ్లకుండా తమ ఇంట్లో నిర్మించిన మరుగుదొడ్డిని ఆ కుటుంబ తప్పనిసరిగా వినియోగించుకునేలా చూడాలనేది ప్రభుత్వ సంకల్పం. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణంతో స్వచ్ఛ మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. ఆగస్టు 15వ తేదీ నాటికి జిల్లాలోని వికారాబాద్, తాండూరు మునిసిపాలిటీలను స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నం కొనసాగుతోంది.

వికారాబాద్ మునిసిపల్ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి మొత్తం 3,372 దరఖాస్తులు రాగా, వాటిలో 2,047 దరఖాస్తులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అర్హత కలిగినవిగా గుర్తించారు. 2,047 మరుగుదొడ్లలో ఇప్పటివరకు 1,957 మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మిగతా 90 మరుగుదొడ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యేలా మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మూడు రోజుల్లోగా ఈ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి స్వచ్ఛ వికారాబాద్‌గా ప్రభుత్వంతో ప్రకటన చేయించాలని పట్టుదలతో మునిసిపల్ యంత్రాంగం పట్టుదలతో ఉంది.

ఇదిలా ఉంటే, తాండూరు మునిసిపల్ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 2,100 దరఖాస్తులు రాగా, వాటిలో 1,350 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించారు. 1,350 మరుగుదొడ్లు నిర్మించాల్సిన లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 862 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 262 మరుగుదొడ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉండగా, 226 మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ మునిసిపాలిటీ లక్ష్యం చేరుకోవాలంటే మరో మూడు వారాల గడువు మాత్రమే మిగిలింది. యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం చేపడితే తప్ప లక్ష్యం నెరవేరని పరిస్థితి. మరుగుదొడ్ల నిర్మాణానికి ఇసుక ప్రధాన అడ్డంకిగా మారింది. ఇసుక లభించక కొందరు మరుగుదొడ్ల నిర్మాణానికి దూరంగా ఉన్నారు. లక్ష్యం చేరుకోని మునిసిపల్ కమిషనర్లపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా.. రేషన్‌కార్డు రద్దు

ఇదిలా ఉంటే, స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్డి లేని ప్రతి కుటుంబం ఆగస్టు ఒకటో తేదీలోగా నిర్మించుకోవాలని స్పష్టం చేసింది. ఆగస్టు 15వ తేదీన అన్ని మునిసిపాలిటీలను స్వచ్ఛ మునిసిపాలిటీలుగా ప్రకటించాలని లక్ష్యం నిర్దేశించుకున్న ప్రభుత్వం ఆ తరువాత ఎవరైనా మునిసిపల్ పరిధిలో బహిర్భూమికి వెళితే రూ.500 జరిమానా విధించడంతోపాటు ఆ కుటుంబం రేషన్‌కార్డు రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మునిసిపల్ పరిధిలో బహిర్భూమికి వెళ్లే స్థలాలను హాట్‌స్పాట్‌గా గుర్తించనున్నారు. ఆ స్థలాల్లో బహిర్భూమి నిషేధమని మునిసిపల్ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. అయినా బహిర్భూమికి వెళ్లడం మానుకోకపోతే ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది.

తట్టు, రుబెల్లా ప్రాణాంతకం





వ్యాధిని అరికట్టేందుకు 17 నుంచి 23 వరకు ఎంఆర్ టీకాలు

అనంతగిరి/కరన్‌కోట : తట్టు, రుబెల్లా వ్యాధులు చిన్నారుల్లో వచ్చేవి. ఇవి చాలా ప్రమాదకరమైనవి అని చెప్పవచ్చు. ఈ వ్యాధి బారినపడి వేల సంఖ్యలో చిన్నారులు మృతి చెందుతుంటారు. వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు వ్యాధులకు కలిపి ఎంఆర్ టీకాలను ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు చిన్నారులకు వేయనున్నారు. తట్టు వ్యాధి అనేది ప్రాణాంతకమైన వ్యాధి. చిన్నారుల్లోని వైకల్యాలకు మరణాలకు ఇది ప్రధాన కారణంగా తయారైంది. ఇది అంటువ్యాధి. సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం ద్వారా ఇది వ్యాపిస్తుంది. ఈ వ్యాధి ద్వారా న్యుమోనియా, డయేరియా మెదడు వ్యాధులు కలిగేలా చేస్తుంది. ఇక రుబెల్లా వ్యాధి, గర్భిణిలకు వ్యాధి సోకడం మూలంగా గర్భంలోని శిశువుకు సోకవచ్చు. ఈ వ్యాధి సోకిన గర్భిణిలకు జన్మించిన పిల్లలు అంగవైకల్యంతో జన్మిస్తారు. కళ్లు, చెవులు, మెదడు, గుండె సంబంధిత వ్యాధులను దీర్ఘకాలికంగా కలుగుచేసే ప్రమాదం ఉంటుంది. ఈ వ్యాధుల బారినపడి ఏటా దేశవ్యాప్తంగా యాభైవేల చిన్నారులు మృతి చెందుతున్నారు.

తట్టు, రుబెల్లా లక్షణాలు

తట్టు వ్యాధి సోకిన చిన్నారులు వ్యాధి సోకిన రెండు వారాలకు జ్వరం వస్తుంది. తరువాత చిన్నారుల శరీరంపై దద్దుర్లు ఏర్పడతాయి. దగ్గురావడం ముక్కులోంచి నీరు కారడం, కళ్లు ఎర్రబడటం ద్వారా ఈ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. రుబెల్లా వ్యాది గర్భిణిలకు తొలి దశలో ఈ వైరస్ సోకితే ఆమె ద్వారా గర్భంలో ఉన్న శిశువుకు సంక్రమిస్తుంది. గర్భం కోల్పోవడం, మృతశిశువు జన్మించడం, తీవ్రమైన జనన లోపాలతో శిశువులు జన్మిస్తారు. గుండె, చెవులు, మెదడు, లోపాలు ఏర్పడతాయి.

వ్యాధి నివారణకు ఎంఆర్ టీకా..

ఈ వ్యాధిని అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా ఎంఆర్ అనే టీకాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒకేరోజు పాఠశాలలోని విద్యార్థులకు ఈ టీకాను వేసేందుకు వైద్యశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. తొమ్మిది నెలల నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అంగన్‌వాడీ సెంటర్లలో అదే విధంగా ఆరు సంవత్సరాల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు పాఠశాలల్లో టీకాలు వేస్తారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు టీకాను వేయించవచ్చు. టీకా మందు పొడి రూపంలో ఉంటుంది. పొడిని మరో సీసాలో ఉండే నీటిని కలపడం ద్వారా ఉపయోగిస్తారు. బుడ్డీలను కలిపిన తరువాత నాలుగు గంటల్లోపే మందును ఉపయోగించాల్సి ఉంటుంది. నాలుగు గంటలు దాటిన తరువాత ఉపయోగిస్తే అది ఉపయోగించిన వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. మందును కలిపిన తరువాత ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్లడానికి వీల్లేదు. టీకాను కేవలం 0.5 మోతాదు మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది.

టీకాను పొందకూడని వారు..

టీకాను అధిక జ్వరం, ఇతర తీవ్రవ్యాధులు ఉండటం, స్పృహలో లేకుండా ఉన్న చిన్నారులకు ఈ టీకా వేయించకూడదు. గతంలో మిజిల్స్ టీకా వేయించుకున్న తరువాత అలర్జీ అదే విధంగా ఇతర సైడ్ ఎఫెక్ట్‌లు ఉన్నవారు టీకాను వేయించుకోకూడదు.

ప్రాణాంతక వ్యాధుల నుంచి టీకాతో రక్షణ

ఇది వర్షాకాలం.. వ్యాధుల కాలం.. జలుబు, దగ్గు, ఆయాసం, తలనొప్పితో కూడిన జ్వరాలు సోకే ప్రమాదకర కాలం. మలేరియా జ్వరాలతోపాటు గన్యా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు సోకే సీజన్‌లో వాటి నుంచి రక్షణ పొందాలంటే శరీరంలో రోగ నిరోధకశక్తి పెరగాలి. అందుకు వ్యాక్సినేషన్ టీకాలు వేయించుకోవాలి.

తొమ్మిది నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల బాలలకు సోకే మీజిల్స్(తట్టు), రూబెల్లా వైరస్ సమర్థంగా ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం టీకా(ఎంఆర్)ను ప్రవేశపెడుతోంది.

ఎవరు వేయించుకోవాలి..

పోషకాహార లోపం కలిగిన చిన్నారుల్లో అతిసారం, నిమోనియా, వంటి ఇబ్బందులు కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వీరికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఈ టీకా వేయాలి. తేలికపాటి శ్వాస సంబంధిత ఇబ్బందులు, అతిసారం, తక్కువ జ్వరం వంటి చిన్నచిన్న అస్వస్థతలు కలిగిన చిన్నా రులకు కూడా ఈ టీకాను ఇప్పించవచ్చు.

ఎవరికి వేయించరాదు

అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు (అపస్మారక స్థితిలో ఉండటం) ఆస్పత్రులలో వివిధ రుగ్మతులతో చేరిన చిన్నారులు, గతంలో ఈ టీకాతో తీవ్రమైన అలర్జీ లేదా ప్రతి చర్యకులోనైన అనుభవం ఉన్నవారికి ఈ టీకాను ఇవ్వరాదు.



15 సంవత్సరాలలోపు వారికే ఎందుకు?

15 సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులలో ఈ వైరస్ సోకిన కేసులు అధికంగా ఉంటాయి. ఈ కారణంగా ప్రభుత్వం ఆ వయస్సు వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఆ వయస్సు వారినే లక్ష్యంగా ఎంచుకుంది.

టీకాను ఎక్కడ వేస్తారు..

టీకా కేంద్రాల్లో మాత్రమే వేస్తారు. పల్స్‌పోలియో మాదిరిగా ఇంటింటికి తిరిగి వేయరు. అన్ని పాఠశాలలు, పాఠశాలలకు వెళ్లని, మిగిలిపోయిన చిన్నారులకు సంచార కేంద్రాలలో టీకాలను అందిస్తారు.

మీజల్స్(తట్టు) రూబెల్లా వల్ల వచ్చే వ్యాధులు

మీజల్స్(తట్టు) రూబెల్లా అనేది ప్రాణాంతకమైన వ్యాధి, చిన్నారులలో వైకల్యాలు, మరణాలకు ఇదొకటి ప్రధాన కారణం. ప్రధానంగా దగ్గడం, తుమ్మడం ద్వారా వచ్చే తుంపరలతో ఒకరి నుంచి ఇతరులకు వ్యాపిస్తుంది. దద్దుర్లు (తట్టుపోసినప్పుడు) కనబడటానికి ముందు 7రోజుల నుంచి, ప్రారంభమైన తర్వాత 7రోజుల వరకు ఇది ఇతరులకు వ్యాపిస్తుంది. అతిసారం, నిమోనియా, నోటిపూత, చెవి ఇన్ఫెక్షన్, కళ్లు దెబ్బతినడం వంటి సమస్యలు రావచ్చు. ఇది కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారి తీయవచ్చు. గర్భిణిగా ఉన్నప్పుడు కలిగే రూబెల్లా ఇన్ఫెక్షన్‌తో గర్భం కోల్పోవడం లేదా మృత శిశువు జన్మించడం, వినికిడి లోపం, గుండె సంబంధిత లోపాలకు దారి తీయవచ్చు. ఇమ్యూనైజేషన్ పొందిన చిన్నారులకు మీజిల్స్(తట్టు), రూబెల్లా ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.



9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు వారికి వేయించాలి

ఈనెల 17 నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో టీకా వేయించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. రెండోసారి టీకా వేయించడం మూలంగా ఎలాంటి దుష్ప్రభావం ఉండదు. 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికకు రుతుక్రమం నడుస్తున్నప్పటికి టీకా పొందాల్సి ఉంటుంది.

-దశరథ్, వికారాబాద్ జిల్లావైద్యాధికారి



ఎంఆర్ టీకాతో రక్షణ

వైరస్ సోకకుండా జాగ్రత్త పడడానికి ఉన్న ఏకైక మార్గం వ్యాక్సినేషన్ చేయించకోవడం. 9నెలలు నుంచి 15సంవత్సరాల లోపు చిన్నారులందరికీ టీకా వేయించాలి. గతంలో వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు కూడా ఈ టీకాను మళ్లీ ఇస్తారు.

- డాక్టర్ అనిల్, చిన్నపిల్లల వైద్యనిపుణులు, తాండూరు

అడ్డగోలుగా నిర్మాణాలు

నామమాత్రంగా చర్యలు
పంచాయతీలకు, హెచ్‌ఎండీఏ ఆదాయానికి గండి
అక్రమ నిర్మాణాలతో నిర్వీర్యం అవుతున్న పంచాయతీలు

ఘట్‌కేసర్ : మండలంలోని పలు గ్రామాలలో అడ్డగోలుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఘట్‌కేసర్ మండలం హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నందున ఎల్‌ఆర్‌ఎస్ అనుమతులతో ఇళ్ళు నిర్మించాల్సి ఉంటుంది. నిబంధనలు పాటించకుండా కొందరు అక్రమార్కులు దొడ్డిదారిన అనుమతులు పొంది ఇళ్ళు నిర్మిస్తున్నారు. దీంతో ఇటు పంచాయతీలకు, అటు హెచ్‌ఎండీకు రావాల్సిన ఆదాయానికి భారీ గండి పడుతున్నాయి. మరి కొంతమంది అక్రమార్కులు పంచాయతీలకు సంబంధం లేకుండానే అనుమతులు సంపాదిస్తున్నారు. ముఖ్యంగా ఆక్రమ లేఅవుట్లకు మృతి చెందిన సర్పంచ్‌ల సంతకాలు పోర్జరీ చేసి లేఅవుట్లు చేస్తుంటారు. అక్రమ నిర్మాణాల పట్ల స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులు అడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఘట్‌కేసర్ మండలంలో ఇప్పటి వరకు 456 ఆక్రమ లేఅవుట్లను గుర్తించారు. మండలంలో ఇప్పటి వరకు దాదాపు 40 వరకు హెచ్‌ఎండిఏ లేఅవుట్లు ఉన్నట్లు అంచనా. 174 అక్రమ నిర్మాణాలను గుర్తించినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి తెలిపారు. ఇది అధికారిక లెక్కలు మాత్రమే, అనధికారంగా వేలాది నిర్మాణాలు ఉంటాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా హెచ్‌ఎండీఏ అధికారులు అటువైపు కన్నెత్తి చూడరనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల మండలంలోని చౌదరిగూడ, ప్రతాప్‌సింగారం, కాచవానిసింగారం పంచాయతీలో ఎల్‌ఆర్‌ఎస్ లేకుండా నిర్మిస్తున్న పలువురు అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ప్రతాప్‌సింగారంలోని అసైన్డ్ భూమిలో నిర్మించిన నిర్మాణాలు కూల్చివేశారు. చౌదరిగూడ పంచాయతీలో ఎల్‌ఆర్‌ఎస్ లేకుండా నిర్మించిన నిర్మాణాల్ని నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు. కాచవానిసింగారంలో అదే పరిస్థితి నెలకొన్నది. చౌదరిగూడలో రాత్రికి రాత్రే నిర్మాణాలు సాగిస్తున్నారని, అక్రమ నిర్మాణాదారులపై చర్యలు తీసుకోవాలని సదరు పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. చౌదరిగూడ పంచాయతీ పరిధిలో 1600 గజాల స్థలంలో హెచ్‌ఎండీఏ, ఎల్‌ఆర్‌ఎస్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. చౌదరి గూడలోని అసైన్డ్ భూమిని ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సందర్శించి పరిశీలించిన విషయం తెలిసిందే. పెద్దల అండదండలతో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల విషయమై ఇటీవల మండలంలోని అఖిలపక్ష నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో అధికారులు సంకటంలో పడ్డారని చెప్పొచ్చు.

సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు అడ్డగోలు అనుమతులు జారీ చేశారు. ఈ అనుమతుల విషయం తేలకుండానే తిరిగి నిర్మాణాలు చేపడుతుండటంతో ప్రస్తుత పంచాయతీ కార్యదర్శులు ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. అక్రమ నిర్మాణాల విషయమై గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులకు జిల్లా యంత్రాంగం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల మేజర్ పంచాయతీ అయిన ఘట్‌కేసర్‌లో ఆరు అక్రమ నిర్మాణాల నాల్గవ అంతస్తును కూల్చివేశారు.


ఘట్‌కేసర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం(ఫైల్)

ఇష్టారాజ్యంగా నిర్మాణాలు
మీసాల సుధాకర్ రావు, పంచాయతీ సభ్యుడు ఘట్‌కేసర్



ఘట్‌కేసర్‌లో అడ్డగోలుగా భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యంగా మారింది. అధికారులు చిత్తశుద్ధితో పని చేసి ఆక్రమ నిర్మాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

అసైన్డ్ భూములనూ వదలడం లేదు
పల్లె బాబూరావు, మాజీ ఉపసర్పంచ్ కొర్రెముల



అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నా పంచాయతీ, రెవెన్యూ, హెచ్‌ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పంచాయతీలకు, హెచ్‌ఎండీఏకు భారీగా నష్టం వాటిల్లుతున్నది. ఒక్కో పంచాయతీలో వందల కొద్దీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

అక్రమ నిర్మాణాల గురించి పైఅధికారులకు నివేదిక అందించాం
సునంద, మండల విస్తరణ అధికారి

మండలంలో ఆక్రమ నిర్మాణాలను గుర్తించి పై అధికారులకు నివేదిక అందజేశాము. గతంలో ఈ మండల అధికారులు మరో మండలంలో కూల్చివేతలలో పాల్గొని, మరో మండలంకు చెందిన అధికారులు ఘట్‌కేసర్‌లో కూల్చివేతలు చేపట్టారు. పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాము.

ఆహ్లాదంగా ఆస్పత్రి

రెండేళ్లనాటి సంకల్పమే నేటి పచ్చదనం
పచ్చని పందిరి కప్పుకున్న చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం
ఆస్పత్రికి వచ్చే రోగులకు పచ్చదనంతో సగం రోగం యామం
'హరితహారానికి' స్ఫూర్తి


దవాఖాన చుట్టూ ఏపుగా పెరిగి మొక్కలు (ఇన్‌సెట్‌లో) చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పరిగి: చిట్యాల దవాఖాన ఏడాది పొడవునా పచ్చదనంతో కళకళాడుతూ చూపరులకు ఆహ్లాదం కలిగిస్తోంది. పరిగి మండలం చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హరితహారంలో మొక్కలు పెంచడంలో జిల్లాలోనే ఆదర్శ ఆరోగ్య కేంద్రంగా కొనసాగుతోంది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ ఎదిగిన టేకు, వేప చెట్ల ఆకులతో స్వాగతం పలుకుతుంటోంది. ఆరోగ్య కేంద్రం ఆవరణలో పెరిగిన చెట్ల మధ్య రోగులు మంచి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత హరితహారంలో ప్రభుత్వ కార్యాలయాల్లో నాటిన మొక్కలు ఏ ఒక్క కార్యాలయంలో కూడా కనిపించడం లేదు. అయితే చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 1000 మొక్కలు నాటితే 990 మొక్కలు నేడు పచ్చగా కనిపిస్తున్నాయి. నాటిన మొక్కలు ఎండిపోకుండా అక్కడ సిబ్బంది వాటిని కాపాడడం కోసం ఎంతో కష్టపడుతున్నారు. ఆసుపత్రి సిబ్బందితోపాటు అక్కడ దినసరి కూలీగా పని చేసే నర్సయ్య మొక్కలకు నీళ్లు పోయడం దగ్గర నుంచి మొక్కల చుట్టు ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను తొలగిస్తూ ఆ మొక్కల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. గత ఏడాది సీఎం కార్యాలయం ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్ కూడా చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి అభినందించారు. చెట్ల పెంపకంతో గ్రామ సర్పంచ్ ప్రశంసాపత్రాన్ని కూడా అందుకున్నారు.

పిల్లల్లా పెంచుతున్నాం.
జయప్రకాశ్, సీనియర్ సహాయకులు



మొదటి విడత హరితహారంలో 1000 మొక్కలు నాటాం. 990 మొక్కలు బతికి పెద్దగా అయ్యాయి. నిత్యం వాటిని పిల్లల్లా కాపాడడం వల్లనే ఇప్పుడు అంత పెద్దగా అయ్యాయి.

రెండేళ్ళపాటు సాకితే పెద్దగా అయ్యాయి
నర్సయ్య, దినసరికూలి



2015లో మొక్కలు నాటాం. రెండేళ్ళపాటు రాత్రింబవళ్లు నీళ్ళు పోశాను. అప్పుడు ప్రహరీ కూడా లేకుండే. తాను చుట్టూ కంపచెట్లను నరికి ఏం రాకుండా ఏర్పాటు చేశాను.

ఫ్యాషన్‌గా టిక్లీ తిలకం

పెళ్లికూతురు అలంకరణకు వాడకం



పెద్దేముల్ : ఒకప్పుడు కుంకుమతో దిద్దే తిలకం రాను రాను ఫ్యాషన్‌గా మారిపోతోంది. కుంకుమతో పెట్టుకునే బొట్టుకు ఏమాత్రం తీసిపోకుండా మారుతున్న పరిస్థితులను బట్టి టిక్లీలు వచ్చేశాయి. మార్కెట్‌లో అనేక రకాలుగా అవి లభిస్తున్నాయి. మహిళల సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బొట్టు గతంలో కుంకుమ, ఐటెక్స్ కుంకుమ తిలకం మాత్రమే ఉండేవి. నుదుటన బొట్టు ధరించడం పవిత్రతకు నిదర్శనమే కాకుండా స్త్రీల ఐదవతనానికి, సౌభాగ్యానికి సంకేతంగా నిలుస్తుంది. అంతే కాకుండా కుంకుమ బొట్టు వల్ల దృష్టిలోపం తగలకుండా ఉంటుందని కూడా నమ్మకం. బొట్టు పెట్టుకోవడం ఆచారంతో పాటు అలంకరణకు ప్రతిరూపం పూర్వీకులు మొదట్లో కుంకుమను పెట్టుకునే వారు. అది రాను రాను ఐటెక్స్ కుంకుమ తిలకంగా రూపుదిద్దుకుని మహిళల మనస్సు దోచుకుంది. కాలం మారుతున్న కొద్ది విభిన్నమైన కలర్లలో ప్లేన్ టిక్లీలు, కటింగ్ డిజైన్స్, స్టోన్స్ టిక్లీలు, కల్యాణం స్టిక్కర్లు, డ్రెస్ మ్యాచింగ్ టిక్లీలు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. మహిళలను ఆకట్టుకునే విధంగా పెటల్స్, సింధూరి, మెందిజిల్ వంటి విభిన్న రంగుల్లో టిక్లీలు తయారు చేస్తున్నారు. పెళ్ళికూతురు, పెళ్ళికొడుకు ముస్తాబు చేయడానికి ఐరేని కుండలు అందంగా అలంకరణ చేయడానికి కూడా ఈటిక్లీలను వాడుతున్నారు. అందుకే టిక్లీలకు గిరాకీ పెరిగింది. టిక్లీలు కొనడం కూడా మహిళలకు షాపింగ్ చేయడంలో ఒక భాగమైంది.

పెళ్లిళ్లు, పండగల సమయంలో అమ్మకాలు బాగుంటాయి
సరిత, మహాలక్ష్మి లేడీస్ కార్నర్



పెళ్ళిళ్లు...పండగల సమయంలో స్టిక్కర్ల అమ్మకాలు బాగుంటాయి. టిక్లీలు లేకుండా పెళ్ళి జరగదంటే నమ్మాలి. పెళ్ళి తంతులో టిక్లీలు ప్రధాన భాగమయ్యాయి.

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?**
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. **ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. **మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?**
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. **డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?**
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. **డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?**
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. **ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?**
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. **ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?**
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. **అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?**
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. **ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?**
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. **అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. **ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?**
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. **దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?**
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. **నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?**
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. **ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?**
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. **ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?**
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. **ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?**
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. **కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?**
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. **బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?**
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. **‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?**
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. **దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?**
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. **'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?**
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. **కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?**
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. **యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?**
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ



24. **తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?**
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. **సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. **ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?**
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. **పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?**
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. **2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?**
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. **దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?**
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. **ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?**
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. **2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?**
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?**
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. **హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?**
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనెన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. **ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?**
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. **ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?**
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. **‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?**
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. **ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. **ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?**
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. **2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?**
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. **‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?**
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

		13) ఎ	20) బి	27) సి	34) సి
		14) డి	21) సి	28) సి	35) ఎ
1) సి	7) సి	15) బి	22) డి	29) బి	36) బి
2) డి	8) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
3) బి	9) డి	17) బి	24) బి	31) బి	38) డి
4) సి	10) ఎ	18) సి	25) బి	32) ఎ	39) సి
5) డి	11) సి	19) బి	26) డి	33) సి	40) డి
6) సి	12) డి				

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: **665**
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \gg 54\%$
4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \gg 64\%$
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25% | Laptop – 15%
+5%
[5–(–15)] = 20% | [25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks $= 40 \times 100 = 4000$
Required correct average
$= \frac{4000-(83-53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 1\,2 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1

విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ


(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్


వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!

మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!

వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?

మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!

వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం


పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT



బొమ్మ గీయండి



రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

- ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45
- మాదాపూర్ 4.10,10.30
- బంజారాహిల్స్ 10.15,7.55
- పంజాగుట్ట 11.00,7.25
- కూకట్‌పల్లి 12.40,7.15
- బంజారాహిల్స్ 1.30,7.40
- కాచిగూడ 1.00, 7.10
- అమీర్‌పేట్ 10.45,10.50
- శామీర్‌పేట్ 4.50
మంజీరా మాల్ - కూకట్‌పల్లి
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
- సికింద్రాబాద్ 11.00,1.40
- కొంపల్లి 10.45,7.40
దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
- ఉప్పల్ 10.50,7.40
జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
- అత్తాపూర్ 10.50,4.30
- కాప్రా 10.50,4.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- ఎల్.బి.నగర్ 2.10.,7.45
షా - చింతల్ 11.15,6.15
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ 70 ఎంఎం ఎ/సి జడ్చర్ల


రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎ/సి -అబిడ్స్ 11.30AM
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

- ఎన్.టి.ఆర్ గార్డెన్
ఎ/సి - మాదాపూర్
ఎ/సి - బంజారాహిల్స్
ఎ/సి - పంజాగుట్ట
ఎ/సి - కూకట్‌పల్లి
- బంజారాహిల్స్
ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
ఎ/సి - కూకట్‌పల్లి
రామకృష్ణ - వరంగల్
CCPL - మల్కాజ్‌గిరి
ఎ/సి - అత్తాపూర్
- సికింద్రాబాద్
ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీస్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ - అత్తాపూర్
రంగ ఎ/సి - వనపర్తి
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్
శ్రీదేవి - నిజామాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
కిన్నెరసాని - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
తిరుమల ఎ/సి - నిర్మల్
రంగ ఎ/సి - వనపర్తి
సాయిబాలాజీ - సత్తుపల్లి
నటరాజ్ - హుస్నాబాద్
పరమేశ్వర - కొత్తగూడెం
సితారా - సంగారెడ్డి
వాసవి ఎ/సి - మధిర
నవరంగ్ - గద్వాల్
రామకృష్ణ - వరంగల్
రాఘవ - మిర్యాలగూడ

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
మూసాపేట్ 6.15PM
ఉప్పల్ 4.40PM
కూకట్‌పల్లి 10.30PM
- కూకట్‌పల్లి 5.10PM
- మల్కాజ్‌గిరి 2.20PM
4.55PM

రేపే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలిమ్స్, శ్రీ పిఆర్‌కె ఫిలిమ్స్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట
తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
??? - వరంగల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి
రామకృష్ణ - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
ఉషాప్రసాద్ - నిజామాబాద్
మహేశ్వరి - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట
కృష్ణప్రియ - కోదాడ
మరియు మీ అభిమాన థియేటర్లలో
N CINEMAS 9000181796



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

అన్నదాతలు విశ్రమిస్తే

అన్నం దొరకదు

రిటైర్డు న్యాయమూర్తి చంద్రకుమార్ రైతుఆత్మహత్యలపై పాదయాత్ర


ప్రసంగిస్తున్న టీటీడీపీ అధ్యక్షుడు రమణ

మంచాల ఇబ్రహీంపట్నం : అలుపెరుగని అన్నదాత విశ్రమిస్తే మనకు అన్నం కూడా దొరకదని.. పాలకులారా ఒక్కసారి బాధిత రైతుకుటుంబాలను పరామర్శించాలని.. అప్పుడే అన్నదాతల ఆత్మఘోష ఏంటో తెలుస్తుందంటూ హైకోర్టు రిటైర్డు జస్టిస్ బి.చంద్రకుమార్ పేర్కొన్నారు. రైతుసమస్యలు పరిష్కరించాలని, రైతుల ఆత్మహ్యాతలు ఆపడానికి అవసరమైన సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతుసంక్షేమ సంఘం అధ్యక్షుడు జస్టిస్ బి.చంద్రకుమార్ చేపట్టిన పాదయాత్ర బుదవారం ఉదయం రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధి రంగాపూర్‌లో ప్రారంభమైంది. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ పాదయాత్ర ఇటీవల రంగాపూర్‌లో ఆత్మహత్య చేసుకున్న రైతుదంపతులు మోహనాచారి, సరిత వ్యవసాయక్షేత్రం నుంచి ప్రారంభమై 20 కిలోమీటర్లు వివిధ గ్రామాలు తిరుగుతూ ఇబ్రహీంపట్నం వరకు కొనసాగింది. ఈ పాదయాత్రకు తెలంగాణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, అరుణోదయ కళామండల అధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ తదితర నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బి.చంద్రకుమార్ మాట్లాడుతూ రైతుదంపతులు మోహనాచారి, సరిత ఆత్మహత్య తనను తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు. అన్నదాతలు ఆత్మవిశ్వాసంతో ఉండాలని కష్టాలు వస్తాయి, పోతాయని.. చీకటి వెనకే పగలు కూడా ఉంటుందని మనబతుకుల్లోనూ సూర్యోదయం ఉంటుందని గుర్తెరగాలన్నారు.

'రాజకీయ స్వప్రయోజనాల కోసమే కేసీఆర్ పాలన'

రాజకీయ ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని.. మూడేళ్లలో మూడువేల మంది అన్నదాతలు ఆత్మబలిదానాలు చేసుకున్నా టీఆర్ఎస్ ప్రభుత్వానికి చలనం లేకుండాపోయిందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ విమర్శించారు. అన్నదాతల ఆత్మహత్యల నివారణ కోసం జస్టిస్ చంద్రకుమార్ చేపట్టిన పాదయాత్రకు మంచాలలో సంఘీభావం తెలిపిన ఎల్.రమణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మూడేళ్ల కాలంలో రాష్ట్రాన్ని 2 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి తీసుకెళ్లారని టీఆర్ఎస్ ప్రభుతాన్ని విమర్శించారు. నీళ్లు, నిధులు నియామకాల ప్రాతిపదికనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిందని చెప్పారు. ప్రతినియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీటిని అందిస్తానన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతలకు ఏంచేసిందో చెప్పాలంటూ ప్రశ్నించారు. నేడు ఎక్కడచూసినా సంఘవిద్రోహశక్తులు చలరేగిపోతున్నారని, డ్రగ్స్ మాఫియా, భూకుంభకోణాలు, కల్తీమాఫియా విజృంభిస్తున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యపు పాలనసాగిస్తున్నారని దుయ్యబట్టారు.

'రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో రాష్ట్రం కావడం దురదృష్టకరం'

అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే తెలంగాణ రెండోరాష్ట్రం కావడం దురదృష్టకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. జస్టిస్ చంద్రకుమార్ చేపట్టిన పాదయాత్రకు సీపీఐ తరపున మంచాల మండలపరిధి రంగాపూర్‌లో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అన్నంపెట్టే అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీవిత్తనాలు, ప్రకృతివైపరీత్యాలు, గిట్టుబాటు ధరలు వంటి సమస్యలు అన్నదాతలని ఆత్మహత్యలకు ఉసిగొల్పుతున్నాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా కళ్లుతెరిచి సమగ్ర వ్యవసాయ విధానాలను అమలుచేసి అన్నదాత ఆత్మహత్యలను నివారించాలని హితవు పలికారు.

పాదయాత్రకు నేతల సంఘీభావం..

రైతు ఆత్మహత్యల నివారణకు రిటైర్డు జస్టిస్ బి.చంద్రకుమార్ చేపట్టిన పాదయాత్రకు వివిధ పార్టీలకు చెందిన నేతలు సంఘీభావం తెలిపారు. వీరిలో తెలుగుయువత రాష్ట్రఅధ్యక్షుడు వీరేందర్‌గౌడ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌యాదవ్, తెలుగురైతు రాష్ట్రనేత రొక్కం భీంరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుక మధుసూదన్‌రెడ్డి, టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లానాయకులు చీరాల రమేష్, సీహెచ్.చక్రపాణి, మోయిజ్‌పాష, ఆకుల సురేష్, కె.రాంరెడ్డి, మెట్టుదామోదర్‌రెడ్డి, ధనుంజయ్య, భద్రీనాథ్, మావిళ్ల వెంకటేష్‌యాదవ్, వీరేష్‌గౌడ్, నిట్టుజగదీష్ మహేందర్, ఐలేష్ యాదవ్, ఎం.అయిలయ్య, కె.వెంకట్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి కె.శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కమిటి సభ్యుడు కావలి నర్సింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్లశ్రీ శైలం, ఓరుగంటి యాదయ్య తదితరులుపాల్గొన్నారు.

'త్యాగాలు ఒకరివైతే భోగాలు ఒకరివా?'

తెలంగాణ రాష్ట్రంకోసం త్యాగాలు చేసిందొకరైతే భోగాలు అనుభవిస్తుందొకరని దీనికోసమేనా అన్ని వర్గాలు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకుందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ప్రశ్నించారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో బుధవారం మంచాల మండలం రంగాపూర్‌నుండి చంద్రకుమార్ చేపట్టిన పాదయాత్ర 18 కిలోమీటర్ల పొడవునా కొనసాగి రాత్రి ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి సీఎం కేసీఆర్ ఇంట్లో నలుగురికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారంటూ ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మూడేళ్ల కాలంలో 3500 మందికిపైగా రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని దీనికిగల కారణాలను విష్లేషించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో 92 శాతం మంది రైతులు అప్పుల్లో ఉన్నారని సగటున ఒక్కొరిపై 92 వేల అప్పులు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ సభలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రబాకర్, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరెడ్డి అర్జున్‌రెడ్డి, సీపీఎం నాయకులు బి.సామేల్, సీ.హెచ్.ముసలయ్య, కె.జగన్. పి.మధుసూధనాచారి, పలు సంఘాల నాయకులు బీవీఎస్ ప్రసాద్, మోహన్‌రాజ్, కాసోజు లలిత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాల్లో ఆలస్యమెందుకు..?

● విద్యార్థులను నిర్బంధించడమెందుకు? ● టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

శంషాబాద్‌రూరల్: అయ్యా కేసీఆర్.. ఉద్యోగుల నియామకాల్లో ఆలస్యమెందుకు చేస్తున్నారని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో వెంటర్నరీ విద్యార్థులు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని నెలరోజుల నుంచి ఆందోళన చేపడుతున్నారు. మంగళవారం విద్యార్థులకు సంఘీభావం తెలపడానికి యూనివర్సిటీకి వెళ్లిన రేవంత్‌రెడ్డిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయన పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు దాటినా ఉద్యోగ నియామకల్లో ఎలాంటి పురోగతి సాధించలేదు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ రావడానికి విద్యార్థుల ఉద్యమాలే కారణమని, అంటువంటిది వారు ఆందోళన చేస్తే పట్టించుకోరా అన్నారు. ఆరురోజుల నుంచి ఒక విద్యార్థి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతుంటే తెలుగుదేశం తరపున పరామర్శించడానికి వెళ్తే అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అర్ధరాత్రి ఆడపిల్లల హాస్టల్‌కు పోలీసులు వెళ్లి వారిని అరెస్టు చేయడం పద్ధతి కాదన్నారు. విద్యార్థులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడానికి వారేమైనా రౌడీలా, గూండాలా? అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు బాగుపడుతాయని ఎందరో ప్రాణత్యాగాలు చేసి రాష్ట్రం తెచ్చుకుంటే ఇదేనా మీరు విద్యార్థులకు ఇచ్చే బహుమానం అని ప్రశ్నించారు. ఓట్లు వేసేది పోలీసులు కాదు.. ప్రజలనే విషయం సీఎం కేసీఆర్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో 570 మండలాలున్నాయి. ప్రతి మండలానికి ఒక హార్టికల్చరర్ ఆఫీసర్, ముగ్గురు సహాయ హార్టికల్చరర్ ఆఫీసర్లు ఉండాలి. కాని ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం పండ్లు, పూల తోటల పెంపకంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉందని చెబుతారు. మరి హార్టికల్చర్ అధికారులు లేనిది దేశంలో ఎలా మూడో స్థానంలో ఉంటుందని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలపై హార్టికల్చరర్ కమిషనర్‌కు, చీఫ్ సెక్రటరీని కలిసి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తామని, లేకుంటే హైకోర్టు ద్వారానైనా విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని చెప్పారు. విద్యార్థులను అరెస్టు చేసి ఇప్పటివరకు వారికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేదన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. తెలంగాణలో మరో ఉద్యోగుల ఉద్యమం త్వరలోనే జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకసారి యూనివర్సిటీలోకి వ్యవసాయ శాఖ మంత్రిని లేదా నీ కొడుకు కేటీఆర్‌ను పంపించి చూడు... పరిస్థితి ఎలా ఉంటుందో? ఇక టీఆర్ఎస్ మంత్రులను కాపాడుకోవడం చాలాకష్టం అని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుక్కవేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.గణేష్‌గుప్తా, టీడీపీ సీనియర్ నాయకులు సామభూపాల్‌రెడ్డి, రామేశ్వర్‌రావు, టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, యాదయ్య, సునిల్, అజయ్, జహంగీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై లఘు చిత్రం షూటింగ్

కులకచర్ల: జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన కార్యక్రమాలపై ప్రభుత్వం లఘు చిత్రం చిత్రీకరణ కార్యక్రమం చేపట్టింది. బుధవారం ముజాహిత్‌పూర్ అక్కమ్మ చెరువులో పూడిక తీత పనుల చిత్రీకరణకు ఎంపీపీ అరుణ కెమెరాకు స్విచ్‌ఆన్ చేసి లఘు చిత్రీకరణ ప్రారంభించారు. ముజాహిత్‌పూర్, దాస్యానాయక్ తండా, అడవి వెంకటాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను చిత్రీకరించారు. చెరువు, కుంటల్లో పూడిక తీత, మొక్కలు నాటే కార్యక్రమం పారంపాండ్, నాడెబ్ కంపోస్ట్, భూముల లేవలింగ్, పండ్ల తోటలు, చిన్ననీటి కుంటల పనులపై డ్రోన్ సహాయంతో చిత్రీకరించారు. చిత్రీకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొన్నారు. లఘు చిత్రాన్ని డైరెక్టర్ మురళీ, కెమెరామెన్ శివ, డీఆర్‌డీఏ కోర్సు డైరెక్టర్ సులోచన చిత్రీకరించారు. కార్యక్రమంలో ఈసీ రేవతి, ఏపీవో మల్లికార్జున్, సర్పంచ్ సారా సునీత, ఎంపీటీసీ దేశ్‌ముఖ్ లావణ్య, టీఆర్ఎస్ నాయకులు రాజప్ప, నాగరాజు, శ్రీనివాస్, అనంతయ్య, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.


చిత్రీకరణలో జాబ్‌కార్డులతో పాల్గొన్న గిరిజనులు

టెన్నిస్ క్రీడాకారిణి జఫ్రీన్‌కు

అభినందనల వెల్లువ

మొయినాబాద్: టర్కీలో జరిగిన డెఫ్ ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి జఫ్రీన్‌కు ఆమె కుంటుంబ సభ్యులు స్నేహితులు అభినందనలే తెలిపారు. గత నెల 18 నుంచి 30 వరకు టర్కీలో జరిగిన డెఫ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న జఫ్రీన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో సత్తా చాటి భారత్‌కు కాంస్యపతకాన్ని సాధించి పెట్టింది. నిరుపేద కుటుంబంలో జన్మినించిన బదిర యువతి టెన్నిస్‌లో రాణించడంతో పాటు భారత డెఫ్ టెన్నిస్ జట్టు కేప్టెన్‌గా ఎంపిక కావడంతో పాటు టర్కీలో జరిగిన డెఫ్ ఒలింపిక్స్‌లో ప్రతిభ కనబరిచింది. టర్కీనుంచి మంగళవారం ఉదయం డిల్లీ చేరుకున్న జఫ్రీన్ మంగళవారం అర్ధరాత్రి మొయి నాబాద్‌కు చేరుకుంది. ఇక్కడికి చేరుకున్న ఆమెకు తన కుటుంబ సభ్యలతో పాటు స్నేహితులు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. భవిషత్తులో భారత్‌తరపున ఆడి బంగారు పతకం సాధించడమే జఫ్రీన్ లక్ష్యం అని ఆమె తండ్రి జాకీర్ తెలిపారు.



జఫ్రీన్‌కు అభినందనలు తెలుపుతున్న స్నేహితులు